కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 23 జనవరి 2025
సంపుటి: 14, సంచిక: 294 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## రోడ్డు ప్రమాదంలో వేద విద్యార్థుల మృతి

ఐదుగురిని కబళించిన మృత్యువు



2



2

## కీటకాల ద్వారా వచ్చే వ్యాధులపై అంతర్జాతీయ సదస్సు



## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు

వారం రోజుల్లో 9 కోట్ల మంది భక్తుల స్నానాలు

కుంభమేళా చిత్రాలను విడుదల చేసిన నాసా

2



## బీఆర్ఎస్ కార్యాలయాలను.. కన్నెత్తి చూసినా ఊరుకునేది లేదు

60 లక్షలు మంది సైనికులు ఉన్న పార్టీ బీఆర్ఎస్ కార్యాలయాలపై దాడి చేసే దరిద్ర్యపు సంస్కృతి కాంగ్రెస్‌ది: కల్వకుంట్ల కవిత

2

# రింగ్ రోడ్లకు అనుబంధంగా... రైల్వే లైను

తక్కువ ఖర్చుతో వేగంగా చేరుకునే రవాణా

సదుపాయాలున్న హైదరాబాద్



- హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి
- ఫ్యూచర్ సిటీలో అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థ
- తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టు
- జీహెచ్ఎంసీ పరిధిలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటు
- విద్యుత్ వాహనాలకు రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీల రద్దు
- 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్ల నిర్మాణం
- హైదరాబాద్ నగరంలో 1.2 కోట్లకు పైగా జనాభా ఉంది
- దావోస్ సమావేశంలో పెట్టుబడులను ఆహ్వానించిన రేవంత్

**దావోస్ జనవరి 22 (నిఘా న్యూస్):** రవాణా రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరం, సీఐఐ, హీరో మోటార్ కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొన్నారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని పారిశ్రామికవేత్తలను సీఎం ఆహ్వానించారు. రాష్ట్ర ప్రజలు తక్కువ ఖర్చుతో.. వేగంగా ప్రయాణించాలనేది ..మిగతా 2లో



## అప్పుడు ఐటి ఇప్పుడు ఏఐ

ఏఐ యూనివర్సిటీలో భాగస్వాములు కావాలని బిల్‌గేట్స్‌ను కోరిన చంద్రబాబు

ఏఐ ఆధారిత సేవలపై ఇరువురు చర్చలు

**దావోస్ జనవరి 22 (నిఘా న్యూస్):** గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఏపీని గేట్‌వేగా నిలపాలని ఏపీ సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు దావోస్ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ మాజీ సీఈవో బిల్‌గేట్స్‌తో చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని సీఎం కోరారు. ఏపీలో ఏర్పాటు ..మిగతా 2లో

## మన బిడ్డల హక్కులను పరిరక్షిద్దాం

నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

ట్విటర్ వేదికగా ప్రధాని మోదీ

2



## ముఖ్యమంత్రితో పాటు 54 మంది మంత్రుల గంగా స్నానం

ప్రయాగరాజ్‌లో ఉత్తర ప్రదేశ్ మంత్రి వర్గ సమావేశం

పలు నిర్ణయాలను ప్రకటించిన యోగి

ప్రయాగ్‌రాజ్, జనవరి 22(నిఘా న్యూస్) కుంభమేళాలో ఆసక్తికరమైన సన్నివేశం అందరిని ఆకట్టుకుంది. యూపీ కేబినెట్ మొత్తం ఒకేసారి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించింది. సీఎం యోగితో పాటు డిప్యూటీ సీఎం బ్రిజేష్ పాఠక్ , కేశవ్‌ప్రసాద్ మౌర్య , ఇతర మంత్రులు గంగానదిలో స్నాన్నం చేశారు. 54 మంది మంత్రులు ఈ ..మిగతా 2లో



## అర్హులందరికీ రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు

దరఖాస్తు చేసుకుంటే మంజూరు ఇస్తాం

విపక్షాల రెచ్చగొట్టే ప్రయత్నాలు నమ్మొద్దు

కరీంనగర్ జిల్లాలో మంత్రుల హామీ

**కరీంనగర్ జనవరి 22 (నిఘా న్యూస్):** అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. పేదలందరికీ కార్డులు ఇస్తామని, ప్రతిపక్షాలు ఆరోపించినట్లు ఎవ్వరూ భయపడొద్దని మంత్రి చెప్పారు. వివిధ గ్రామసభల్లో మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్‌లు పాల్గొని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎవ్వరూ ఆందోళన చెందవద్దన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు గ్రామసభలో ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ..మిగతా 2లో





## తెలంగాణలో 45 వేల కోట్ల భారీ పెట్టుబడి

ప్రభుత్వంతో సన్ పెట్రో కెమికల్స్ ఎంవోయూ

7 వేల మందికి ఉద్యోగాలు

**హైదరాబాద్ జనవరి 22 (నిఘా న్యూస్):** తెలంగాణలో భారీ పెట్టుబడులపై దావోస్‌లో మరో కీలక ఒప్పందం జరిగింది. రూ.45,500 కోట్ల పెట్టుబడులతో సన్ పెట్రో కెమికల్స్ ఎంవోయూ చేసుకుంది. భారీ పంప్డ్ స్టోరేజీ పవర్, సోలార్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుపై ఒప్పందం జరిగింది. రాష్ట్రంలోని నాగర్ కర్నూల్, మంచిర్యాల, ములుగు ప్రాంతాల్లో ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయి. సన్ పెట్రో కెమికల్స్ ప్రాజెక్టులతో 7వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం తెలిపింది. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో మూడో రోజు తెలంగాణకు భారీగా పెట్టుబడులు వచ్చాయి. సన్ పెట్రో కెమికల్స్ సంస్థ తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. తెలంగాణలో రూ.45 వేల కోట్లు ఇన్వెస్ట్ చేసేందుకు ఆ సంస్థ అంగీకరించింది. ఈ మేరకు దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వంతో సన్ పెట్రో కెమికల్ సంస్థ ఎంవోయూ ..మిగతా 2లో

## తెలంగాణ మీన్స్ బిజినెస్

దావోస్‌లో ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్

2050 లక్ష్యానికి అనుగుణంగా ఫ్యూచర్ సిటీ

14 వేల ఎకరాల్లో విస్తరిస్తుందని వెల్లడి

**దావోస్ జనవరి 22(నిఘా న్యూస్)** ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ఈసారి తెలంగాణ పెవిలియన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గతానికి భిన్నంగా ఈసారి ఇండియన్ గ్యాలరీలోనే అన్ని రాష్ట్రాలకు ప్రత్యేక పెవిలియన్ కేటాయించారు. 'తెలంగాణ మీన్స్ బిజినెస్' అనే థీమ్‌తో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్ దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, నిపుణులను ఆకట్టుకుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు అందుబాటులో ఉన్న నైపుణ్య వనరులు, తెలంగాణకు ఉన్న అనుకూలతలను చాటిచెప్పేలా ఈ పెవిలియన్‌ను అందంగా ..మిగతా 2లో




## రైలు ప్రమాదంలో... ముక్కలైన మృత దేహాలు

మహారాష్ట్రలో జరిగిన ప్రమాదంలో 12 మంది మృతి, 40 మందికిపైగా గాయాలు



మహారాష్ట్ర జనవరి 22 (నిఘా న్యూస్): మహారాష్ట్రలో మరో రైలు దుర్ఘటన జరిగింది. జల్‌గావ్ జిల్లాలోని పరండా రైల్వే స్టేషన్ సమీపంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లక్నో నుంచి మహారాష్ట్ర లోని ముంబైకి ప్రయాణిస్తున్న ..మిగతా 2లో

## ఇంకెన్నాళ్లు దరఖాస్తుల జాతర

ఎన్నికలకు ముందు కోతలు తరువాత ఎగవేతలు

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**సిద్దిపేట జనవరి 22(నిఘా న్యూస్)** దరఖాస్తుల పేరుతో ప్రజల ఉసురు ఎందుకు పోసుకుంటున్నారు. ప్రజల డబ్బులు ఎందుకు వృధా చేస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు ప్రశ్నించారు. ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టాలి, దరఖాస్తు పెట్టిన ప్రతిసారి 30, 40 రూపాయలు ఖర్చు అవుతుందని, ప్రజాపాలనలో అప్లికేషన్ పెట్టాం, మీ సేవలో అప్లికేషన్ పెట్టాం, ఇప్పుడు మళ్లీ గ్రామసభల్లో అప్లికేషన్ పెట్టుకున్నామని ప్రజలు అంటున్నారని, ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆన్ లైన్ దరఖాస్తులు కట్టగట్టి పక్కకు పడేయడం వల్ల మళ్ళీ మళ్ళీ దరఖాస్తులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిరదని ధ్వజమెత్తారు. సిద్దిపేట పట్టణం గాడిచర్లపల్లి 15వ వార్డ్ లో నిర్వహించిన గ్రామ సభలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. నిర్బంధాల మధ్య గ్రామసభలు నిర్వహిస్తున్నారని, ఎలక్షన్ల ముందు అందరికీ పరమాన్నం పెడుతామన్నారని, ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతున్నారని ..మిగతా 2లో

# బాలికల వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### బొజ్జల సుధీర్ రెడ్డిని అభినందించిన జిల్లా కలెక్టర్



**శ్రీకాళహస్తి, జనవరి 22 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణం నందు సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాట ఇచ్చిన నెల రోజుల్లో హాస్టల్ రూపురేఖలు మార్చిన ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపిన విద్యార్థులు నెలరోజులు మునుపు హాస్టల్లో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అక్కడున్న పరిస్థితులను చూసి చలించిపోయి సొంత నిధులతో హాస్టల్ మరమత్తులు చేపట్టడం జరిగింది. బాలికల వసతి గృహాన్ని ఇలా కార్పొరేట్ స్థాయిలో చేసిన ఎమ్మెల్యేకి సుధీర్ రెడ్డికి అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమం నందు పట్టణ అధ్యక్షులు విజయకుమార్ కంట రమేష్ కాసారం రమేష్ దుర్గాప్రసాద్ వినయ్ ఉమేష్ బుజ్జి కిషోర్ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# శివయ్య సన్నిధిలో స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్



**శ్రీకాళహస్తి, జనవరి 22 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దర్శనార్థం విచ్చేసిన స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.సుబ్బయ్య తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వెర్రి రమేష్, శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వజ్రం కిషోర్, తిరుపతి జిల్లా ఎస్టీ విద్యార్థుల సంఘం నాయకుడు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర యాదవ మహాసభ అధ్యక్షులుగా చింతల



**బాలాపూర్, జనవరి 22 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులుగా చింతల రవీందర్ యాదవ్ ను ఎన్నుకున్నట్లుగా అఖిల భారత యాదవ మహాసభ జైపూర్ లో జరిగిన సమావేశంలో ప్రకటించినట్లుగా రాష్ట్ర యాదవ మహాసభ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు మేకల కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగపల్లి నారాయణ యాదవ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, దేవనమోని శ్రీనివాస్ యాదవ్, దోటి బాలరాజు యాదవ్, కన్నబోయిన అంజయ్య యాదవ్, ఎడమ అనిల్ యాదవ్ లు నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షుడిని ఘనంగా సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# 1.87 కిలోల గంజాయి స్వాధీనం ఇద్దరి అరెస్ట్



**శేరిలింగంపల్లి, జనవరి 22 (నిఘా న్యూస్):** గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరిని శంషాబాద్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారివద్ద నుంచి 1.87 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు డీటీఎఫ్ శంషాబాద్ బృందం రెండు వేర్వేరు చోట్ల తనిఖీలు నిర్వహించారు. చిన అంజయ్యనగర్, గచ్చిబౌలి, నార్సింగిలో తనిఖీలు చేస్తుండగా చిత్తరంజన్ అలియాస్ మున్నా ఒడిశాకు చెందిన వ్యక్తిని అరెస్టు చేశారు. అతని హీరో ప్యాషన్ ప్రో బైక్ లో (1.17) కిలోల పొడి గంజాయి బైక్ స్వాధీనం చేసుకున్నారు. బిజయ్ బెహరా బాలాజీ నగర్, మంచిరేవుల, నార్సింగిలో ఉంటూ అతని ద్విచక్ర వాహనం టివిఎస్ స్పోర్ట్‌లో బైక్ లో (700) గ్రా లూజు డ్రై గంజా, బైక్ స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులు ఒడిశా నుంచి గంజాయి తెచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఇద్దరు నిందితులను శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

# హెచ్ బీ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మౌలాలి, జనవరి 22 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీ ఫేజ్-2 సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాలనీ గుర్తుల సైన్ బోర్డులను, కమ్యూనిటీ హాల్ షెడ్ ను ప్రారంభోత్సవం చేసి, సంక్రాంతి ముగ్గుల పోటీ విజేతలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ తో కలిసి బహుమతులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలోని ప్రధాన సర్కిలలో ఈ బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా అవసరమైన కాలనీ కమ్యూనిటీ హాల్, పాఠశాలలు, గృహాలు, అపార్ట్మెంట్లు, దేవాలయాలు తదితర చిరునామాలు సులువుగా గుర్తించే విధంగా ఉపయోగ పడతాయని మిగతా కాలనీలలో కూడా ఆదర్శంగా తీసుకొని ఇలాంటి సులభతరమైన పద్ధతులు అవలంబిస్తే చిరునామాలు గుర్తించవచ్చని కోరారు. ప్రారంభోత్సవానంతరం కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించి కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్ లను శాలువాలతో గౌరవించుకున్నారు. అనంతరం సంక్రాంతి పురస్కరించుకొని జరిపిన ముగ్గుల పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులను ఎమ్మెల్యే, కార్పొరేటర్ తో కలిసి సంక్షేమ సంఘం సమక్షంలో అందజేశారు. అనంతరం కాలనీకి సంబంధించిన ఐడి కార్డులను కాలనీవాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి ఆర్.వి.సాంబశివరావు, కోశాధికారి టి.నరేందర్ రెడ్డి, సలహాదారులు కె.చంద్రమోహన్ ఉపాధ్యక్షులు పిఎన్.జగదీశ్వర్, ఎస్.భువనచంద్ర, సంయుక్త కార్యదర్శులు పి.వెంకటేశం, ఈ.రామచంద్రారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ బాబు, కే.మధుబాబు, డి.సురేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాందాస్, రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, హరినాద్ రెడ్డి, భూపాల్ గౌడ్, పూస రమేష్, బాలయ్య గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# గోశాలలోని మూగ జీవులకు రక్షణ కరవు



**శ్రీకాకుళం, జనవరి 22 (నిఘా న్యూస్):** టెక్కలి గోశాల లోని మూగజీవాలు ఎండకు ఎండుతూ,వర్షంలో తడుస్తూ, మంచులో గజగజా వణుకుతూ అనేక కష్టాలు పడుతూ నోరులేని పశువుల భాదలు వర్ణనాతీతం. రహదారుల్లో సంచరిస్తూ టెక్కలి ప్రజలకు తరచూ ప్రమాదాలకు గురి చేస్తున్నాయి. రోడ్ల మీద సంచరిస్తున్న పశువులను సంరక్షణకు రాష్ట్ర మంత్రి,టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చన్నాయుడు ఆదేశాల మేరకు ఆర్భాటంగా టెక్కలి టౌన్ లో ప్రజలకు, వ్యాపారస్తులకు, వాహనదారులకు అనేక ఇబ్బందులు కలిగిస్తు గోసాల ఏర్పాటు చేశారు. మూగ జీవులను బంధించి మూడు మాసాలు గడుస్తున్న నేటికీ ఎటువంటి నీడను ఏర్పాటు చేయని అధికారులు, దీంతో పశువులు ఆరోగ్యం క్షీణించి అనేక ఇబ్బందులు పడుతున్నాయి. చూసి చూడనట్లుగా వ్యవహారిస్తూ సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారు. గోవుల రక్షణ పట్ల అధికారుల్లో కనీసం చలనం లేకపోవడం చూస్తుంటే మానవత్వం మటుమాయం అయినట్లు తెలుస్తోంది. మూడు మాసాలుగా ఎటువంటి నీడ లేక ఎండలోనే నోరులేని పశువులను ఉన్నాయంటే చూస్తుంటే ఆవేదన కలుగుతుందని గౌరక్షకులు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే స్పందించి గోసాల ప్రాంతంలో నీడ ఏర్పాటు, రాత్రి పూట వెలుతురు కోసం విద్యుత్ లైట్లు వేసి పరిసర ప్రాంతం పశువులకు ఆరోగ్యాలు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా సీనియర్ నాయకులు లింగరాజు చిట్టిబారికి కోరారు. పశువులకు ఉన్నపలంగా సరైనటువంటి సంరక్షణ కల్పించాలని అధికారులను కోరారు.

# చదువుతోపాటు క్రీడాల్లో రాణించాలి

### నిజాంపేట జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ శ్రీనివాసరావు



**నిజాంపేట్, జనవరి 22 (నిఘా న్యూస్):** జడ్పిహెచ్ఎస్ నిజాంపేట పాఠశాల నందు 26 జనవరి రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు ఆటలు పోటీలను హెడ్మాస్టర్ శ్రీనివాస్ రావు ప్రారంభించారు. మొదటి మ్యాచ్ గా సీనియర్ బాలుర కబడ్డీ మ్యాచ్ ను టాస్ చేసి,క్రీడాకారుల పరిచయ కార్యక్రమంతో మ్యాచ్ ఆరంభమైనది. ఇప్పటివరకు జరిగిన మ్యాచ్లో 42-36 తేడాతో 10వ తరగతి విద్యార్థి సునీల్ టీం గెలవడం జరిగింది. కార్యక్రమంలో ఎస్టియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస రాథోడ్, దేవి సింగ్ గురూజీ, విజయ్ కుమార్, హరి ,శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, కాశీనాథ్, రాజు, భారతి, విజయలక్ష్మి, సురేఖ, భ్రమరాంబ, సుశీల ప్రవీణ్ కుమార్ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు 26 జనవరి రోజు బహుమతులు అందజేయబడతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువుతోపాటు ఆటల్లో రాణించాలని కోరారు. ఆటలలో గెలుపోటములు సహజమని గేలిచినవారు పొంగిపోకుండా ఓడిన వారు కుంగిపోకుండా స్ఫూర్తిని విద్యార్థులు అలవర్చుకోవాలని అన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆరోగ్య భారత్ నిర్మాణంలో విద్యార్థులు ముందు ఉండాలని కోరారు. విద్యార్థులను ఆటల పోటీల్లో తర్ఫీదు ఇస్తున్న పిడి విఠల్ ని అభినందించారు.

# గుడివారిపల్లిలో పశువైద్య శిబిరంల

### ఉచిత మందులను పంపిణీ చేసిన టిడిపి నేతలు



**చంద్రగిరి, జనవరి 22 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం గాదంకి పంచాయతీ గుడివారిపల్లిలో పశు సంవర్ధక శాఖ ప్రభుత్వం ఉచిత పశు ఆరోగ్య శిబిరం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాకాల జడ్పిటిసి నంగా పద్మజ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి విచ్చేశారు. గ్రామంలో ఉన్నటువంటి 105 పశువులకు పిడుదుల మందు పిచికారి చేసి, 35 మేకలకు, దూడలకు,పశువులకు నట్టల నివారణ మందు తాగించడం జరిగింది. గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు.పాకాల జడ్పిటిసి నంగా పద్మజ రెడ్డి,గాదంకి మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి పశువులకు సంబంధించిన ప్రభుత్వం తరపున ఉచిత మందులు పంపిణీ చేశారు.పశువులకు స్ప్రే మందు చేశారు. ఉచిత పశు వైద్య శిబిరాల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి రవి, పాకాల మండలం పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ వి.శ్రీధర్, కె.ఒడ్డేపల్లి పశువైద్యాధికారిని జి.మోహన కుమారి,పశుసంవర్ధక సహాయకులు కేజీ అనిల్ కుమార్, ఎస్.సరిత, పి.ఆనంద్, సి.ముని శంకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ మిషన్ ప్రారంభం

- చెత్త నిర్వహణలో ఆధునిక పద్ధతులు అనుసరించాలి
- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క



**మేడిపల్లి, జనవరి 22 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఐటీసీ సంస్థ సహకారంతో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ మిషన్ ప్రారంభోత్సవం పీర్జాదిగూడ నగరపాలక సంస్థ మేయర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా పట్టణీకరణను దృష్టిలో ఉంచుకుని చెత్త నిర్వహణలో ఆధునిక పద్ధతులు అనుసరించాలని సూచించారు. ఇంటింటి నుండి వ్యర్థాలను సమర్థవంతంగా సేకరించి, పునర్వినియోగం చేయగలిగే విధంగా వర్గీకరించడం అత్యవసరమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక వసతుల కల్పనే లక్ష్యం

### మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**శేరిలింగంపల్లి, జనవరి 22 (నిఘా న్యూస్):** మియాపూర్ డివిజన్ పరిధిలో మెరుగైన మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా కృషి చేస్తున్నామని కార్పొరేటర్, జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. బుధవారం బీ.కే.ఎన్.క్లేవ్ కాలనీలో తలెత్తినటువంటి డ్రైనేజీ సమస్యను కాలనీ వాసులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తిలలో మౌళిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో బీ కే ఎనక్లేవ్ కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కాలనీ వాసులు ప్రతాప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, లింగమూర్తి రాజు, స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు



**పహాడీషరీఫ్, జనవరి 22 (నిఘా న్యూస్):** అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ఇవ్వనున్నట్లు జల్పల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్రావు, కౌన్సిలర్ పల్లపు శంకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కు సంబందించి జల్పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీలో ప్రజాపాలన వార్డు సభ ఇల్లు లేని వారికి రేషన్ కార్డులు అప్లికేషన్ ఫామ్స్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటరామ్, కౌన్సిలర్ పల్లపు శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు అవుతాయన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు తీసుకున్నవారు వార్డు సభకు రావాలని కోరారు. వార్డు సభలను అర్హులైనవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల జాబితాను ప్రకటించడంతో పాటు నూతన దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు.

# గ్రామసభలో గందరగోళం




**ఇల్లందు, జనవరి 22 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాల గుర్తింపులో భాగంగా బుధవారం ఇల్లందు మండలం బాలాజీ నగర్ పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. అక్కడికి చేరుకున్న బిఆర్ఎస్ నేత దాస్యం ప్రమోద్ తో పాటు కొందరు గందరగోళం సృష్టించారు. గ్రామసభలో ఉన్న అధికారి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లుల అర్హుల లిస్టును విడుదల చేసినట్టు తెలుపుతూ అట్టి లిస్టును చదువుతున్న నేపథ్యంలో అధికారిపై అక్కడున్న ఇందిరమ్మ కమిటీ వాళ్లపై దురుసుగా మాట్లాడుతూ సజావుగా జరిగే గ్రామసభలో గందరగోళం సృష్టించారని స్థానికులు తెలిపారు. గ్రామసభ వద్ద ఇందిరమ్మ కమిటీ వాళ్లపై తిరగబడటం చూసిన ప్రజలు ఆగ్రహం వ్యక్తపరిచారు. ఇలాంటి వ్యక్తుల వల్ల ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అందకుండా పోవడంతో పాటు పంచాయతీ అభివృద్ధి కోల్పోవలసి వస్తుందని అన్నారు. సామరస్యంగా జరిగే గ్రామ సభలో గందరగోళం సృష్టించిన వారిపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




**ఉప్పల్, జనవరి 22 (నిఘా న్యూస్):** సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలు ఈనెల జనవరి 25, 26,27, 28 తేదీలలో సంగారెడ్డి లో జరుగుతున్నాయి. మహాసభలను, 25 న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఉప్పల్ సిపిఎం కార్యాలయం వద్ద బుధవారం మహాసభల పోస్టర్స్ ను సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం.వినోద మాట్లాడుతూ బహిరంగ సభలో సిపిఎం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందా కారత్, బీవీ రాఘవులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య, ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభలకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కార్యదర్శి జే.వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు సామల నాగరాజు, బి.పెద్ద స్వామి, జె.లలిత, కే.ఊర్మిళ, జే.ఉపేందర్, సిపిఎం పార్టీ నాయకులు పట్టాభి రామయ్య జే.యం.మురళీమోహన్, రవి, గాయత్రి, మేరీ తదితరులు పాల్గొన్నారు.




అంబర్ పేట చెన్నారెడ్డి నగర్ లోని పద్మావతి హాస్పిటల్ ఎదురుగా ఉన్న కరెంటు స్తంభం పై ప్రమాదకరంగా వేలాడుతున్న స్ట్రీట్ లైట్.
-అంబర్ పేట, జనవరి 22 (నిఘా న్యూస్):

## బడంగ్పేట్ లోని పలు డివిజన్లలో వార్డు సభలు



**బాలాపూర్, జనవరి 22 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ కార్పొరేషన్ పరిధిలో 5, 20, 20, 21, 22, 23, 24, 25, 26, 28, 29, 30, 32 వ డివిజన్లలో ఆయా డివిజన్ల కార్పోరేటర్ల అధ్యక్షతన ప్రజాపాలన వార్డు సభలు నిర్వహించారు. ఈ సభల్లో కొత్త రేషన్ కార్డులు, ఇందిర ఇళ్లు, రైతు భరోసా పథకాల కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తు స్వీకరిస్తూ, అర్హులైన కొత్తవారిని గుర్తించారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత రెడ్డి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, కమిషనర్ పి. సరస్వతి వివిధ పార్టీలు నాయకులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా బాస్కెట్ బాల్ జట్టు ఎంపికలు



**కర్నూల్, జనవరి 22 (నిఘా న్యూస్):** విజయవాడలో ఈనెల 28 నుంచి 31 వరకు జరగబోయే మొదటి రాష్ట్రస్థాయి 23 సంవత్సరాల లోపు బాలుర, బాలికల బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొనే కర్నూలు జిల్లా జట్టు కోసం ఈ నెల 23 వ తేదీన డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ బాస్కెట్ బాల్ క్రీడా ప్రాంగణంలో సాయంత్రం 5 గంటలకు జిల్లా జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి భాను ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంపికలకు వయస్సు ధ్రువీకరణ పత్రంతో హాజరు కాగలరని తెలిపారు. ఇతర వివరములకు 9985161007 నెంబర్లో సంప్రదించగలరు.

## వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలి

### జల్ పల్లి మున్సిపల్ కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్





**పహాడీషరీఫ్, జనవరి 22 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో వార్డు సభ నిర్వహించారు. కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల జాబితాను ప్రకటించ దంతో పాటు నూతన దరఖాస్తులను కూడా స్వీకరించామని ఈ సందర్భంగా అధికారులు తెలి పారు.

## ఈ నెల 25న ఎంపీ ఆర్ క్రికెట్ టోర్నమెంట్

**రామంతాపూర్, జనవరి 22 (నిఘా న్యూస్):** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ 26వ తేదీలలో ఎం.పి.ఆర్.క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వజీర్, షకీల్, షహీల్ లు ఒక ప్రకటనలో తెలిపారు. రామంతపూర్ ఇందిరానగర్ చిన్న చెరువు మైదానంలో నిర్వహించే ఈ టోర్నమెంట్ ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ లు ప్రారంభిస్తారని తెలిపారు. టోర్నమెంట్ లో గెలుపొందిన విన్నర్స్ కి రూ.15 వేలు నగదు, రన్నర్స్ కి రూ.7 వేల రూపాయలు నగదు అందజేస్తామని తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొనే టీమ్ లు ఈ నెల 24వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఫజీర్-7093077349,షకీల్-7680843566, షహీల్-7995292245 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## జాతీయ ఐక్యత అవార్డుకు భద్రమోని నరేందర్ ఎంపిక



**హైదరాబాద్, జనవరి 22 (నిఘా న్యూస్):** జాతీయ యువజన, ఐక్యత అవార్డు-2025కు భద్రమోని నరేందర్ ఎంపికైనట్లు సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ మిరుదొడ్డి రాజ్ నారాయణ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 23వ తేదీ గురువారం నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో స్వామి వివేకానంద 162 వ జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని టీసీసీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ముఖ్య అతిధులుగా ఓయూ వైస్ ఛాన్స్ లర్ ప్రొ.ఎం.కుమార్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నారాయణ, తెలంగాణ సాహిత్య అకాడమీ భాష, సాంస్కృతిక శాఖ కార్యదర్శి డా.బాల చారి, ప్రముఖ విద్యావేత్త డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, సినీ హాస్యనటులు డా.మోహన్ బాబు, పృథ్వి, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డైరెక్టర్ లయన్ ప్రేమ్ చంద్ మునోట్ జైన్ పాల్గొని అందజేస్తారని తెలిపారు.

# ఈటలలో పెరిగిన జోష్.. కబ్జాదారుడిపై చేయి చేసుకున్న ఎంపీ

- పోచారం మున్సిపల్ పరిధిలోని ఏకశిలా నగర్ లో రౌడీయిజం
- పేదలను బెదిరించి స్థలాలను కబ్జా చేస్తున్న వైనం
- జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం
- పేదల క్షేమం కోసం ఎక్కడికైనా వెళ్తాం






**ఘట్ కేసర్, జనవరి 22 (నిఘా న్యూస్):** పేదలకు అండగా నిలుస్తాం, వారి క్షేమం కోసం ఎక్కడికైనా వెళ్తామని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని, కొర్రెముల్ల రెవెన్యూ పరిధిలో ఉన్న ఏకశిలా నగర్ లో, 1985 వ సంవత్సరం కాలంలలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో చిరు ఉద్యోగులు చేస్తూ, మరికొందరు చిరు వ్యాపారాలు చేస్తూ, పైసా పైసా కూడా పెట్టుకుని ఇళ్ల స్థలాలను కొనుగోలు చేస్తే, ఆనాటి నుంచి నేటి వరకు స్థానికంగా ఉండే కొందరు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు, రౌడీల లాగ గుండాయిజం చేస్తున్నారని, బెదిరించి వారిపై దాడులకు సైతం పాల్పడుతున్నారని, వారు కష్టపడి కొనుగోలు చేసిన ప్లాట్లను లాక్కునే ప్రయత్నం చేస్తూ ఉన్న క్రమంలో ప్రజలు ఇటీవల ఎంపీ ఈటలను కలిసి వారికి జరిగిన అన్యాయాన్ని వెలుబుచ్చుకున్నట్లు బాధితులు తెలిపారు. దీంతో ఆయన ఆయనే నేరుగా యాక్షన్ లోకి దిగి పలుమార్లు సంబంధిత అధికారులతో, జిల్లా కలెక్టర్, స్థానిక రెవిన్యూ అధికారులతో, రాచకొండ పోలీస్ కమిషనర్ తో మాట్లాడినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో, మంగళవారం పోచారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఏకశిలా నగర్ కు తానే స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సమయంలో, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన రియల్ ఎస్టేట్ బ్రోకర్లు పక్కన ఉన్న ఓ బిల్డింగ్ కింద మద్యం తాగుతూ కనబడడంతో వారిని అడిగే ప్రయత్నం చేయగా, వారు దూర్సుగా మాట్లాడడంతో కోపోద్రిక్తులైన ఎంపీ ఈటల రాజేందర్ బ్రోకర్ చెంప చెల్లుమనిపించారు. దీంతో పక్కనే ఉన్న బిజెపి కార్యకర్తలు ఆ బ్రోకర్లపై విచ్చుకుపడ్డారు. దీంతో వారు పరారయ్యారు. వారిని అరెస్టు చేసే వరకు నేను ప్రజల వద్ద ఉంటానని, మధ్యాహ్నం భోజనం అక్కడే చేసి కూర్చున్నారు. అనంతరం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడడం జరిగింది. అనంతరం రాచకొండ పోలీస్ కమిషనర్ కు, జిల్లా కలెక్టర్ కు, ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రం రెడ్డి, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు నవావత్ సురేష్ నాయక్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, ప్లాట్ల ఓనర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు నిరంతర ప్రక్రియ

- గ్రామ సభలో చదివే జాబితా దరఖాస్తు దారుల జాబిత మాత్రమే
- మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ కన్వీనర్ మునిగొండ శేఖర్



**మేడ్చల్, జనవరి 22 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే రైతు భరోసా, ఇందరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అయిన సంక్షేమ పథకాల అమలు ప్రక్రియలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ కన్వీనర్ మునిగొండ శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా మునిగొండ శేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలలో చదివే జాబితా కేవలం దరఖాస్తు దారుల జాబితా మాత్రమే అని అర్హుల జాబితా కాదని ఆయన అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. రేషన్ కార్డుల్లో, ఇందిరమ్మ ఇళ్లలో తమ పేర్లు రాలేదని ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని ప్రజలకు రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ గురించి గ్రామ సభలలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరిస్తున్నారని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు జాబితాలో రాక పోతే వెంటనే దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ పేర్లు జాబితాలో రాలేదని అధికారులను సంప్రదిస్తే మీ వద్ద నుండి అధికారులు దరస్తూలను స్వీకరించి ధరఖాస్తు ఆధారంగా విచారణ జరిపి సంక్షేమ పథకాలు అదేవిధంగా కృషి చేస్తారన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబనికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ అందజేస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం వల్ల గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు అందలేదు కాబట్టి రేషన్ కార్డులకు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకుంటారని కాబట్టి రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. గ్రామ సభ లో దరఖాస్తు చేసుకోని వారు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కొందరు బిఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారన్నారు.

# తూప్రాన్ లో ప్రశాంతంగా గ్రామసభలు




**తూప్రాన్, జనవరి 22 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభలను నిర్వహించాలి అనే కోణంలో తూప్రాన్ మండలంలోని ఇమాంపూర్, కిష్టాపూర్, కోనాయిపల్లి పి.బి, నాగులపల్లి, నర్సంపల్లి వెంకటాయిపల్లి తదితర గ్రామ పంచాయతీలల్లో గ్రామ సభలు నిర్వహించారు. మండలంలోని వెంకటయపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు, అధికారుల మధ్య పొంతన లేక గ్రామ ప్రజలు గొడవకు దిగడంతో రసాబసగా రసాభాసగా మారిన సభ. ఈ గ్రామ సభలల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, క్రొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, గతంలో ఆరు గ్యారంటీలో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది, అర్హులైన పేద వారికి సహాయము అందించాలనే ప్రభుత్వ ఉదేశ్యము ప్రకారముగా జాబితాను గ్రామ ప్రజల ముందు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పి సీఈవో ఎల్లయ్య తోపాటు ఆర్డీవో జయచంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన గ్రామసభలు నిర్వహిస్తున్నాము ఇందులో నిజమైన అర్హులైన వారికి పథకాలు వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని ఏర్పాటు చేసిన ఈ జాబితాను గ్రామ ప్రజల ముందు చదివి వినిపించడం జరిగింది, ఇందులో ఎమ్మార్వో విజయలక్ష్మి, ఎంపీడీవో. కె.శేషాద్రి, ఎంపీఓ.ఎన్.సతీష్, ఏఈపిఆర్ మధు, డిప్యూటీ ప్రభు దాస్, ఎం ఏ ఓ గంగుమల్లు, గ్రామపంచాయతీ స్పెషల్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ముస్తాబాద్ నూతన కార్యవర్గం



**ముస్తాబాద్, జనవరి 22 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్ లో బుధవారం మహాజన్ సోషలిస్ట్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవునూర్ ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముస్తాబాద్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రం అందజేశారు. కమిటీ వివరాలు వివరాలు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొమ్మెట రాజు, ఉపాధ్యక్షులు జోగేపల్లి నాగరాజు, మాదూరి కిషన్,పల్లె దేవయ్య, ప్రధాన కార్యదర్శి మంద కిషన్, కార్యదర్శులు ప్రభాకర్, మూడపల్లి రాజు మార్వాడి దేవరాజు సంయుక్త కార్యదర్శులు దుర్గయ్య,రాజ మల్లయ్య, పల్లె కనకయ్య, కార్యవర్గ సభ్యులు దేవయ్య పరశురాములు, చెంచు దేవయ్య,గౌరవ అధ్యక్షుడు చుంచు మల్లయ్య, గౌరవ సలహాదారు ముక్క మల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ నాపై నమ్మకముతో మండల అధ్యక్షునిగా ఏకగ్రీవం చేసిన ప్రతి ఒక్క సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో మాదిగ సోదరులు జనవరి 24న మందకృష్ణ మాదిగ జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా జిల్లాలోని దప్పు కళాకారుల ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండలం నుండి అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై లారీ డ్రైవర్లకు అవగాహన

## ఉప్పల్ ఆర్టిఏ కేంద్రం ఎంవిఐలు రవీందర్ రెడ్డి, ఉమా




**ఉప్పల్, జనవరి 22 (నిఘా న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఉప్పల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు రవీందర్ రెడ్డి, ఉమా లు సూచించారు. జాతీ య రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం ఉప్పల్ రింగ్ రోడ్డులో లారీ డ్రైవర్లకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరిగే ఆస్కారం లేదని పేర్కొన్నారు. ప్రతి డ్రైవర్ వాహనాన్ని అతివేగంగా నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, మద్యం సేవించి వాహనాల నడపవద్దని, వాహనాలను ఓవర్టేక్ చేసే ముందు ఎదురుగా వస్తున్న వాహనాలను గమనించాలని సూచించారు. భద్రత వారోత్సలపై కళాకారులు పాటలు పాడి డ్రైవర్లకు చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో రవాణా కార్యాలయ సిబ్బంది ఏఓ.కృష్ణారావు, కామేశ్వరి, ఎఎంవిఐలు శ్రీనివాస్, కిరణ్ కుమార్, సిబ్బంది పాల్, అరుణ్, అభిలాష్, స్టీపెన్, అమృత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం శిఖరేశ్వరం వద్ద భక్తుల నిరసన

### రోడ్డుపై బైఠాయించిన భక్తులు

### ఫిట్నెస్ లేదని జీపులను అనుమతించని పోలీసులు





**శ్రీశైలం, జనవరి 22 (నిఘా న్యూస్):** శ్రీశైలానికి సమీపంలోని శిఖరేశ్వరం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇష్టకామేశ్వరి ఆలయానికి జీపులు నడపకుండా నిలిపివేయడంపై భక్తులు రహదారిపై బైఠాయించి ఆందోళన చేస్తున్నారు. ఫిట్నెస్ లేని జీపులను పోలీసులు నిలిపివేస్తూ ఆంక్షలు విధించారు. టికెట్లు తీసుకున్న తర్వాత భక్తులను ఇష్టకామేశ్వరి ఆలయానికి అనుమతించకుండా ఆంక్షలు విధించడం సరికాదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భక్తులు శిఖరేశ్వరం వద్ద ఉన్న ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నడంతో శ్రీశైలం-దోర్నాల వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు కార్లు నిలిచి పోయాయి. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని భక్తులు డిమాండ్ చేశారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

### మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి




**మేడ్చల్, జనవరి 22 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి మున్సిపల్ పరిదిలోని 9,18 వార్డులలో స్థానిక కౌన్సిలర్లు వంగేటి లావణ్య, పాలకుర్తి భవానీ గౌడ్ ఆద్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలను మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సంధర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి అని మరోసారి రుజువు చేశారని కొనియాడారు. ప్రభుత్వం అంధించే సంక్షేమ పథకాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు గ్రామ సభలలో ధరఖాస్తులు స్వీకరించనున్నారని అన్నారు. కాబట్టి అర్హులందరు ఈ సంక్షేమ పథకాలకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ మెన్ చెర్ల రమేష్, పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నరసింహ రెడ్డి, నాయకులు హనుమంత్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## వీకర్ సెక్షన్ కాలనీలో తీరిన నీటి సమస్య

### మున్సిపల్ కౌన్సిలర్ తుడుం గణేష్



**మేడ్చల్, జనవరి 22 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డులోని వీకర్ సెక్షన్ కాలనీలో వాటర్ లైన్ వేయించడం జరిగిందని స్థానిక కౌన్సిలర్ తుడుం గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తుడుం గణేష్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా 4వ వార్డులోని వీకర్ సెక్షన్ కాలనీలో నీటి సమస్య ఉండడంతో కొత్త పైప్ లైన్ సహాయంతో నీటి పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నీటి పైప్ లైన్ ద్వారా వీర్ సెక్షన్ కాలనీలో నీటి సమస్య తీరనుందని చెప్పారు. దీనికి సహకరించిన మేడ్చల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మర్రి దీపికా రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వార్డు అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు.

# ఇమాంగూడ మంఖాల్, తుక్కు గూడలో గ్రామ సభలు

- హాజరైన కలెక్టర్ నారాయణరెడ్డి
- అర్హులకు రేషన్ కార్డులు అందజేస్తాం.

**ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తాం**

**మహేశ్వరం, జనవరి 22 (నిఘా న్యూస్):** అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం. ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (రైతు భరోసా, భూమి లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల జారీ) పథకాల అమలులో భాగంగా మున్సిపాలిటిలో బుధవారం వార్డు నెంబర్ 6,7,8,9,10 ఇమాంగూడ , మంఖాల్, తుక్కుగూడ కు సంభందించి వార్డులలో, వార్డు సభలు నిర్వహించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించారు. వార్డు నెంబర్.8 మంఖాల్ కి సంభందించి వార్డు ఆఫీసు వద్ద వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. అర్హులైన వారి నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డులకు ఇందిరమ్మ ఇండ్లకు రైతు భరోసా కు తదితర సంక్షేమ పథకాలకు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరూ వార్డు సభలలో పాల్గొని దరఖాస్తులను ఇవ్వాలన్నారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ బరిగేల హేమలత గౌడ్, వైస్ చైర్ పర్సన్ భవాని వెంకట్ రెడ్డి, కమీషనర్ వాణి రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బాకీ విలాస్, ఇందిరమ్మ కమిటి



సభ్యులు, వార్డు సూపర్ వైజింగ్ అధికారి మల్లేష్, వార్డు అధికారులు లబ్ది దారులు, పాల్గొన్నారు. వార్డు నెంబర్. 6 ఇమాంగూడలో సూపర్ వైజింగ్ అధికారి పర్వతాలు మేనేజర్, స్థానిక కౌన్సిలర్ కొప్పుల పద్మ శివయ్య, వార్డు అధికారి యాదమ్మ, వార్డు నెంబర్.7 లో కౌన్సిలర్ బూడిద తేజస్విని, సూపర్ వైజింగ్ అధికారి అసిఫా బేగం, వార్డు అధికారి శ్రీహరి, వార్డు నెంబర్.9 లో స్థానిక కౌన్సిలర్ చైర్ పర్సన్ బరిగేల హేమలత, సూపర్ వైజింగ్ అధికారి స్వర్ణ కుమారి, వార్డు అధికారి విజయ లక్ష్మి, వార్డు నెంబర్.10 లో స్థానిక కౌన్సిలర్ బాధవాత్ రవి, సూపర్ వైజింగ్ అధికారి వెంకట రఘునాథ్, వార్డు అధికారి రామచంద్రయ్య ఇందిరమ్మ కమిటి సభ్యులు, లబ్ది దారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఒరిస్సా వైద్య బృందం



**తూప్రాన్, జనవరి 22 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ 50 పడకల ఆసుపత్రిని ఒరిస్సా వైద్య బృందం సందర్శించారు. పలు వార్డులను కలియతిరిగి వైద్య పరంగా చేస్తున్న సేవలను గమనించారు, ముఖ్యంగా గర్భిణీలు, వృద్ధులు, చిన్నపిల్లలకు సాధారణ ప్రజలకు చేస్తున్న వైద్యాన్ని పరిశీలన చేసి అద్భుతంగా ఉందని ఒరిస్సా వైద్యం బృందం ప్రశంసించారు. ఇందులో పి.అనిల్ కుమార్ సి.జి.జి.హైదరాబాద్, పి.పురుషోత్తం సి జి జి హైదరాబాద్, ఒరిస్సా వైద్య బృందం అరవిండింద, గోవింద మహంతి, రబీ నారాయణ్ సాహు, ఇప్సిత, మోహపత్ర, మనుహు శ్రీ, దీప్తి ర్యాంకన్, మల్లిక్, దీపక్ మాజీ వైద్యులు పాల్గొన్నారు.

## ఆరవ వార్డులో ప్రజాపాలన




**తూప్రాన్, జనవరి 22 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తూప్రాన్ మున్సిపల్ ఆరవ వార్డులో ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేసినారు, అరవ వార్డు కౌన్సిలర్ పల్లెర్ల జ్యోతిరవీంద్ర గుప్తా ఆధ్వర్యంలో ఇందిరమ్మ భరోసా, రేషన్ కార్డులు రైతు భరోసా, అనే కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ పర్యవేక్షణలో జరిగింది. ఇందులో ఇందిరమ్మ ఇల్లు నాలుగు, రేషన్ కార్డులు ఇరవై మూడు వార్డులోని ప్రజలకు లిస్టు ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాసు, కాంగ్రెస్ నాయకుడు నాగరాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు యువజన కాపు రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మనోహర్



**ముస్తాబాద్, జనవరి 22 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన మెంగని మనోహర్ ను మున్నూరు కాపు యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మున్నూరు కావు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ పేదల మీదుగా నియామక పత్రాన్ని మనోహర్ కు అందించారు.ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఉపాధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర జనాభాలో 18 శాతం ఉన్న మున్నూరు కాపులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడం కొరకు నా వంతు పనిచేస్తూ మన హక్కుల కోసం పోరాడుతామన్నారు. రానున్న రోజులలో మున్నూరుకాపులు రాజకీయంగా, ఆర్థికంగా విద్యాపరంగా ముందుకు పోవడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు మాసం రత్నాకర్, బిసి సంఘము జిల్లా అధ్యక్షుడు పోలాస నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గోతులను పూడ్చడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం



**అంబర్ పేట, జనవరి 22 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ లోని ప్రభుత్వ ప్రాథమిక కేంద్రం ఎదురు లైన్ అయ్యప్ప నగర్ లో డ్రైనేజీ పైపులైన్ పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్ మట్టిని తరలించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మూడు నెలల క్రితం ఈ కాలనీలో కొత్తగా డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు చేశారని వారు తెలిపారు. అయితే పైపులైన్ వేసిన తర్వాత జలమండలి కాంట్రాక్టర్ గౌస్ మట్టిని ఎక్కడికి అక్కడే వదిలేసారని, గోతులను పూడ్చలేదని వారు పేర్కొన్నారు. దీనివల్ల గత మూడు నెలలుగా కాలనీలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కాంట్రాక్టర్, జలమండలిఅధికారులదృష్టికితీసుకువెళ్లినవారు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు మండి పడుతున్నారు. అదేవిధంగా పాన్ షాప్ లైన్ లో డ్రైనేజీ పనులు పూర్తిచేసిన జలమండలి కాంట్రాక్టర్ ఇనాముల్లా ఖాన్ మట్టిని తరలించ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని స్థానికులు ఆరోపించారు.

## గ్రంథాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**ఇల్లందు, జనవరి 22 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ జెకె కాలనీలో నూతన గ్రంథాలయమును రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రంథాలయమును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన పూర్వీకులు తరతరాలుగా సంపాదించిన అనుభవాలు ఆలోచనలు గ్రంథాలయాల్లో భద్రపరచారు. అవి నేటి ప్రజలకు ఎంతో విజ్ఞానాన్ని అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మడుగు సాంబమూర్తి ప్రజా ప్రతినిధులు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి

**పోచారం మున్సిపల్ కౌన్సిలర్ చింతల రాజశేఖర్**



**ఘట్ కేసర్, జనవరి 22 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలని మూడో వార్డు కౌన్సిలర్ చింతల రాజశేఖర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు శ్రీ లక్ష్మీనరసింహ కాలనీ లోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన మూడో వార్డు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆరు గ్యారంటీలలో దరఖాస్తులు చేసుకున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అయితేనేమి రైతు భరోసా అయితే నేమి ప్రజలకు సక్రమంగా మేలు జరగాలని ఆయన కోరారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు నేరుగా వాళ్ళ ఇంటికి చేరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మెట్టు గణేష్ యాదవ్, మీసాల శ్రీరాములు, శిరోమణి, సింగిరెడ్డి వినూత్ రెడ్డి, బాలగోని చిన్న నరసింహులు గౌడ్, సభ సూపర్వైజర్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి, వార్డు ఆఫీసర్ రాములు, సాయి తేజ, సూపర్వైజర్ వినోద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, మూడో వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం: లంక రమేష్




**బాపులపాడు, జనవరి 22 (నిఘా న్యూస్):** మహిళలను ఆర్థిక అక్షరాస్యులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం" అని మమతల పందిరి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు లంక రమేష్ అన్నారు. స్థానిక వీరవల్లి గ్రామంలో మమతల పందిరి సేవ సమితి లో కుట్టు మిషన్ నేర్చుకునే నారీ శక్తి మహిళలకు ఆర్థిక అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తరుపున సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ ద్వారా అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా బ్యాంక్ ఖాతాదారులకు ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలకు పరిష్కారాల సదుపాయం, బ్యాంకు బిజినెస్ కరస్పాండెంట్ల ద్వారా ఖాతాదారులకు ఇంటి వద్దనే బ్యాంకింగ్ సేవలు, డెబిట్, క్రెడిట్ కార్డ్స్, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఎస్ఎంఎస్ అలర్ట్స్, బర్ నేరాలు, ఓటీపీ లింక్స్, బ్యాంక్ బీమాలు అలాగే డిపాజిట్ స్కాంలు తదితర విషయాలపై మమతల పందిరి సేవ సమితిలో కుట్టు మిషన్ నేర్చుకునే నారీ శక్తి మహిళలకు సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ ఫర్మేషన్ సంస్థ తరుపున కౌన్సిలర్స్ కె రవి, ఎం అజయ్ కుమార్, ఎన్ రమేష్ అవగాహన కల్పించారు. అలాగే మహిళలకు జీవన ఉపాధి కల్పిస్తూ పది మందికి ఉపయోగ పడే ఉపాధి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు మమతల పందిరి సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు లంక రమేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పునుకొల్లు తేజ గోపాలకృష్ణరాయి, వర ప్రసాద్ రాధిక నాయుడు, అనూష, సత్యమణి, వాణి, ఈశ్వర్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంఘం అధ్యక్షులుగా వెంకట్ రాంరెడ్డి

**ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు దిశగా చర్యలు**



**షాద్ నగర్, జనవరి 22 (నిఘా న్యూస్):** తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం షాద్ నగర్ డివిజన్ కమిటీ సమావేశం అధ్యక్షులు పంది వెంకట్ రాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాబోవు రోజుల్లో ఉద్యమ కారుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సాదించే విధంగా కృషి చేయాలని తీర్మానించారు. అలానే మండల కమిటీలు ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలనీ, ముందుగా జనవరి 26 నాడు ఫరూక్ నగర్ మండల కమిటీ , షాద్ నగర్ పట్టణ కమిటీ ల ఎన్నిక, జనవరి 27 నాడు కొందుర్గ్, చౌదరి గూడ మండల కమిటీ ల ఎన్నిక జరపాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా వెంకట్ రాంరెడ్డి రమాట్లాడుతూ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఎన్నిక తరువాత కేవలం కేశంపేట మండల కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. మధ్యలో కొంత ఆలస్యం జరిగిందనీ, త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే పనిలో ఉన్నారు. కనుక ఈ నెలలో అన్నీ మండల కమిటీ లు పూర్తి చేసి, నిజమైన ఉద్యమ కారులను గుర్తించి, వారి వివరాలను డివిజన్ కమిటీకి తెలియజేయాలని, అందుకొసం మండల కమిటీలు, పట్టణ కమిటీలు పూర్తి చేయటం కోసం 26, 27 తేదీలలో ఫరూక్ నగర్, కొందుర్గ్, చౌదరీ గూడ, షాద్ నగర్ పట్టణ కమిటీ లు ఎన్నుకుంట్టునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం డివిజన్ గౌరవ అధ్యక్షులు పినపాక ప్రభాకర్, సలహా దారులు నక్కల వెంకటేష్ గౌడ్, కో కన్వీనర్లు జంగారు నరసింహ, మహ్మద్ సిరాజుద్దీన్, ఉపాధ్యక్షులు ఆర్ల యాదయ్య, జంగారి రవి, సిద్దల శ్రీనాథ్, కో ఆర్డినేటర్ మామిడి పల్లి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి లేని పేదలందరికీ ఇందిరమ్మ భరోసా అమలు చేయాలి

- ప్రజా సమస్యలపై హైదరాబాద్ లో ఫిబ్రవరిలో మహా ధర్నా
- సిపిఎం వైరా డివిజన్ కమిటీ సమావేశంలో
- రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని



**వైరా, జనవరి 22 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలు ప్రకటించి 13 నెలలు అవుతున్నా నేడు గ్రామ సభలు పెట్టి అర్హులకు సంక్షేమ పథకాలు అందకుండా అనేక కొర్రీలు పెడుతుందని, ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజల పక్షాన ఆలోచించి, భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుచేసి ఇల్లు లేని పేదలందరికీ రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వైరా బోడెపూడి భవనంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం సుంకర సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పోతినేని సుదర్శన్ రావు తోపాటు పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీల అమలు కోసం ఫిబ్రవరి మొదటి వారంలో హైదరాబాదులో రాష్ట్ర స్థాయిలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రైతు భరోసా అందని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయాలని కోరారు. పోడు భూములు సాగు చేస్తున్న గిరిజన, గిరిజనేతర రైతులకు రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగు సిపిఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభ సందర్భంగా 25వ తేదీన జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, వైరా నియోజకవర్గంలో అత్యధిక పంచాయతీలో సిపిఎం గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు తాళ్ళాపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, దొంతబోయిన నాగేశ్వరావు, బాణాల శ్రీనివాసరావు, మచ్చా మణి, కే.నరేంద్ర చెరుకుమల్లి కుటుంబరావు, తోట నాగేశ్వరావు, భానోత్ బాలాజీ, వజ్జా రామారావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, తాతా పద్మ, కొండబోయిన ఉమావతి, బోయినపల్లి శ్రీనివాసరావు, ఏర్పుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ అధికారి రాహుల్ హెడ్గేను సన్మానించిన కురుమ యువత




**నారాయణఖేడ్, జనవరి 22 (నిఘా న్యూస్):** కురుమ సంఘం అధ్యక్షులు బూరుగడ్డ పుష్ప ఆధ్వర్యంలో నారాయణఖేడ్ కురమ సంఘం ఉపాధ్యక్షులు మలుగొండ తాలూకా యూత్ అధ్యక్షులు నర్సింలు ఆధ్వర్యంలో ఐపీఎస్ అధికారి రాహుల్ హెడ్గే కురుమను మర్యాదపూర్వకంగా కలిసి గొంగడితో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నవాబు గారి భూమన్న యూత్ అధ్యక్షులు జైపాల్ మనూర్ మండల్ యూత్ అధ్యక్షులు అంజయ్య కల్హేర్ మండల అధ్యక్షులు మనోజ్ మనూర్ మండల అధ్యక్షులు మల్లేష్ గౌరవ అధ్యక్షులు సంటెలి అంజన్న గోపాల్ దశరథ్ శ్రీకాంత్ జ్ఞానేశ్వర్ సంతోష్ పండరి యాదవ్ నగేష్ భూమేష్ గడ్డ మీది పోచయ్య పెద్దన్న గారి బీరుగొండ, నావనాథ్ బీరప్ప అంజయ్య కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 24 న.. మన్సాన్ పల్లిలో మహా జాబ్ మేళా



**మహేశ్వరం, జనవరి 22 (నిఘా న్యూస్):** ఈనెల 24న మహేశ్వరం మండల పరిధిలోని మన్సాన్ పల్లి చౌరస్తాలో 24న శుక్రవారం మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు పి.సబితా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా జాబ్ మేళాలో నిరుద్యోగులు పాల్గొన సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు నాయక్ తెలిపారు. 20 మల్టీ ఇంటర్నేషనల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు. ఈ అవకాశాన్ని 5 నుండి డిగ్రీ వరకు చదువుకున్న 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సులైన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. వేతనం 18 వేల నుండి 60 వేల వరకు ఉంటుంది. సుమారు మూడు వేల ఉద్యోగాలు ఆందుబాటులో ఉంటాయని చెప్పారు.

## బిజెపి నేత సురేష్ యాదవ్ మృతి



**అంబర్ పేట, జనవరి 22 (నిఘా న్యూస్):** అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు కొత్మీర్ సురేష్ యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి సురేష్ యాదవ్ ఆ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేసి పార్టీ అధినేత ఎన్టీఆర్ అభిమానాన్ని చొరగొన్నారు. సురేష్ యాదవ్ 1986లో జరిగిన బల్దియా ఎన్నికల్లో నింబోలి అడ్డా డివిజన్ నుంచి టిడిపి తరపున పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓటమిపాలయ్యారు. బుధవారం మధ్యాహ్నం హర్రస్ పెంట హిందూ స్మశాన వాటికలో ఆయన అంత్యక్రియలు జరిగాయి. ఈ అంత్యక్రియలు బంధుమిత్రులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 22 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని గండిచెరువు గ్రామానికి చెందిన దుర్గమ్మ ఆరోగ్యం సమస్యతో హాస్పిటల్లో చూయించుకోగా వారికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన రూ.46 వేల చెక్కును గ్రామ పెద్దలు జక్క సంజీవరెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి, గండి చెరువు బ్యాంక్ డైరెక్టర్ జక్క కృష్ణారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ గుర్రం శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.



అయోధ్య బలరాముడి ప్రాణ ప్రతిష్ట ప్రధమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ లో కర సేవకుడు శ్రీనివాస్ ముదిరాజ్ పుష్ప దంపతుల ఆధ్వర్యంలో రాముడు చిత్రపటానికి పూజలు నిర్వహించి దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడి ఆలయ నిర్మాణం కోసం ఎంతో మంది కరసేవకులు పోరాటం చేశారని, వారి త్యాగాల ఫలితంగా రామమందిర నిర్మాణం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సాయి తేజ గౌడ్, బాల్ రాజ్ గౌడ్, ప్రవీణ్ కుమార్, నిఖిల్ గౌడ్, ప్రవీణ్, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట జనవరి 22 (నిఘా న్యూస్):*

## రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మంత్రి



**ఇల్లందు, జనవరి 22 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలంలోని లలితాపురం గ్రామం నుండి రాఘుబోయిన గూడెం కు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం బిటి రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చెయ్యగా బుధవారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్ల నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా నరేష్



**ధర్మపురి, జనవరి 22 (నిఘా న్యూస్):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం ధర్మారం మండలం మల్లాపూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ధర్మారం మండల అధ్యక్షులు మద్దునాల మల్లేశం,ప్రధాన కార్యదర్శి సాతరాజుల సుమన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ నిర్ణయించడం జరిగింది. కమిటీఅధ్యక్షులుగా మేట్ పల్లి నరేష్,ఉపాధ్యక్షులు దికొండ రమేష్, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మధు,కార్యదర్శి నేరెళ్ల ప్రదీప్, కోశాధికారి కుమ్మరి మహేష్, అధికార ప్రతినిధి వెల్మదాసరి హనుమయ్య, గౌరవ అధ్యక్షులు కుమ్మరి మల్లేశం,గంగాధర హనుమయ్య,ముఖ్య సలహాదారులు న్యాతరి రవీందర్,ఆసపల్లి నాంపల్లి, కార్యవర్గ సభ్యులు కుమ్మరి శంకరయ్య,న్యాతరి రాజు,గౌతమ్, దీకొండ, ప్రణీత్, అజయ్, కుమ్మరి బాబు,మాతంగి సంపత్, వెల్మదాసరి హనుమయ్య, కుమ్మరి శేఖర్,నేరెళ్ల మధు,న్యాతరి గణేష్,నేరెళ్ల రామకృష్ణ,గజ్జల సురేష్, ఇరువురాళ్ల మనోహర్,మాతంగి సంతోష్, దీకొండ సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రోడ్డు వేశారు.. డ్రైనేజీ నీటిని నిలిపివేశారు



**గన్నవరం, జనవరి 22 (నిఘా న్యూస్):** గన్నవరం మండలం, గొల్లనపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు వేశారు. ఒకచోట డ్రైనేజీ నిర్మాణం ఆపారు. దీంతో గ్రామస్తులు విస్మయానికి గురవుతున్నారు. రాజకీయ నాయకుల జోక్యంతో ఇక్కడ డ్రైనేజీ నిర్మాణం ఆగిపోయిందని అంటున్నారు. సిమెంట్ రోడ్డు నిర్మాణానికి లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెడుతుంది. అయితే గ్రామంలో రెండు వైపులా డ్రైనేజీ పనులు చేపట్టారు. అయితే గ్రామంలోని రావి చెట్టు సెంటర్లో మలుపు వద్ద డ్రైనేజీ నిర్మాణం ఆపివేశారు. గ్రామంలోని ఓ వ్యక్తి అడ్డు పడడంతో దానిని కట్టకుండా ఆపేసారని గ్రామస్తులు చెబుతున్నారు. రోడ్డును ఆక్రమించి ఇంటి మెట్లు కట్టడమే కాకుండా డ్రైనేజీ కట్టకుండా అడ్డుపడుతున్నాడని అంటున్నారు. కాంట్రాక్టర్ సిమెంట్ రోడ్డు వేసి పనులు ముగించేస్తున్నారు. డ్రైనేజీ కట్టకుంటే మురుగు నీరు పోయే పరిస్థితి ఉండదు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు సమస్యను పరిష్కరించి పనులు చేపట్టేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తాం

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 22 (నిఘా న్యూస్):** ప్రజా పాలనలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ప్రజా పాలనలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ఎమ్మెల్యే హాజరై ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యారంటీ పథకాలు మహాలక్ష్మి, గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ వంటి పథకాలను అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. అంతేకాకుండా గ్రామ సభలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇల్లు లేని పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు, భూమి లేని పేదవాళ్ళకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేలు, భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా



కింద ఎకరానికి 12 వేలు ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అందజేస్తామని తెలిపారు. అనాజ్ పూర్ గ్రామంలో నివసించే ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందజేస్తామని సామాజిక భవనాలు నిర్మిస్తామని, ఇల్లు కట్టుకోవడానికి భూమిలేని పేరు పేదలకు



ఇందిరమ్మ ఇంటి స్థలాలు అందజేస్తామని తెలియజేసారు. ఈ సంక్షేమ పథకాలు అందజేసే బాధ్యత సంబంధిత అధికారులు, తీసుకోవాలని ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, మాజీ జడ్పీటీసీ బింగి దాసు గౌడ్, ఎంఆర్ ఆర్ యువసేన అధ్యక్షుడు బుర్ర మహేందర్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# సంతృప్తికరంగా మాతా శిశు కేంద్రం వైద్య సేవలు

### సీనియర్ రీజినల్ డైరెక్టర్ డా.అనురాధ

**తాండూరు, జనవరి 22 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు చేయడంలో ప్రసూతి వైద్య నిపుణులు ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడం సంతృప్తికరంగా ఉందని సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ స్పష్టం చేశారు. భారత ప్రభుత్వ కుటుంబ సంక్షేమ శాఖ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విభాగం సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ తో కలిసి తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి పర్యటించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్, ఆర్. ఎం. ఓ డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి తో కలియ తిరుగుతూ ఆరోగ్య కేంద్రంలోని వివిధ వైద్య విభాగాలను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు అందించే ఓ.పి వైద్య విభాగాన్ని, చిన్నపిల్లలకు వైద్య సేవలు అందించే ఓ.పి వైద్య విభాగాన్ని, ప్రసూతి వైద్య విభాగాన్ని, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని కితాబిచ్చారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత సక్రమంగా కొనసాగుతుందని వెల్లడించారు. (ఎన్. హెచ్. ఎం) నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ఆరోగ్య కేంద్రానికి వచ్చే నిధుల వినియోగం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య



కేంద్రంలో పరిశీలించిన సమగ్ర నివేదికను ఉన్నత అధికారులకు నివేదిక రూపంలో సమర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ బుచ్చిబాబు, జిల్లా ప్రోగ్రామ్ అధికారిణి డాక్టర్ వై.పవిత్ర, ఎ.ఓ.డాక్టర్ ప్రవీణ్, ప్రసూతి వైద్య నిపుణులు, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి.అనిత, డాక్టర్.తెహరీన్, నర్సింగ్ సిబ్బంది, ఉన్నారు.

## సర్వ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి

### ఎమ్మెల్యే కోరిక మేరకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర హామీ



**నారాయణపేట, జనవరి 22 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని నర్వ మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరితో కలిసి పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులకు అన్నిరకాల సదుపాయాలు సరిగ్గా ఉన్నాయా లేదా..? వైద్య సేవలు సరిగ్గా అందుతాయని మంత్రి సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని ల్యాబ్, లేబర్ రూమ్, ఇన్ పేషెంట్ వార్డులను మంత్రి పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం నర్వ మండల కేంద్రంలో 30పడకలతో నూతన ఆస్పత్రి కేటాయించాలని మంత్రిని ఎమ్మెల్యే కోరగా అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు.

# ప్రభుత్వం సూచించిన రుసుము మాత్రమే వసూలు చేయాలి

### మీసేవా కేంద్రాల నిర్వాహకులను ఆదేశించిన ఎమ్మార్వో

**అంబర్ పేట్, జనవరి 22 (నిఘా న్యూస్):** అంబర్ పేట మండల రెవెన్యూ కార్యాలయం పరిధిలో ఉన్న మీసేవా కేంద్రాలలో ఆన్ లైన్ దరఖాస్తు చేసుకునే వారి నుండి నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన రుసుమును మాత్రమే వసూలు చేయాలని తహసిల్దార్ వీరాభాయి ఆదేశించారు. బుధవారం మండల కార్యాలయంలో మీసేవా కేంద్రాల నిర్వాహకులతో తహసిల్దార్ సమావేశమై పలు సూచనలు చేశారు. మండల రెవెన్యూ కార్యాలయం పరిధిలోని కొంతమంది మీ సేవా కేంద్రాల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా దరఖాస్తుదారుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. మీసేవా కేంద్రాల నిర్వహకులు దరఖాస్తుదారుల వద్ద ప్రభుత్వం సూచించిన రేట్లను మాత్రమే వసూలు చేయాలని సూచించారు. దరఖాస్తు దారుల వద్ద అధిక డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవని తహసిల్దార్ హెచ్చరించారు. అదేవిధంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను మీసేవ కేంద్రాల నిర్వహకులు ఏరోజు కారోజు మండల కార్యాలయానికి తీసుకొచ్చి అప్పగించాలని సూచించారు. కొంతమంది నిర్వాహకులు ఆన్ లైన్ చేసిన తర్వాత



దరఖాస్తులను రోజుల తరబడి తమ వద్ద ఉంచుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. మీ సేవా కేంద్రాల్లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను ఆన్ లైన్ చేసిన తర్వాత దరఖాస్తుదారులు కూడా వాటిని తీసుకొచ్చి మండల కార్యాలయంలో ఇవ్వవచ్చని తహసిల్దార్ సూచించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన మీ సేవా కేంద్రాల్లో మాత్రమే ప్రజలు ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ బలరాం, ఆర్ఐ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పొలాలను పరిశీలించిన ఏవో కృష్ణయ్య



**బెల్లంకొండ, జనవరి 22 (నిఘా న్యూస్):** మండలం లోని పాపాయపాలెం,వన్నాయ పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో రబీ మొక్కజొన్న, వేరుశనగ పంటలను వ్యవసాయ అధికారి డి క్రిష్ణయ్య గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బంది రైతులతో కలిసి పరిశీలించారు. రబీ మొక్కజొన్న లో మొవ్వ పురుగు ఆశించినది నివారణకు గాను కార్బొ ఫ్యూరాన్ గుళికలు మొవ్వ సుడులలో వేయుట వలన సమర్ధవంతం గా నివారించ వచ్చుని.వేరుశనగ పైరు నాటిన 30-35 రోజులకు విధిగా జిప్సమ్ ఎకరాకు 200 కె జి ల చొప్పున వెదజల్లినచో ఊడలు బాగా ఏర్పడి, పెంకు తయారీ,గింజలో నూనెశాతం పెరిగి నాణ్యమైన దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. పి ఎం కిసాన్ అర్హులై న రైతులు ఆయా గ్రామ రైతు సేవా కేంద్రాలలో ఉన్న పెండింగ్ పి ఎం కిసాన్ జాబితాలో పేరు పరిశీలించుకొని సవరణ కోసం సంబంధిత పత్రాలు రైతు సేవా కేంద్ర సిబ్బందికి సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో , గ్రామ ఉద్యాన సహాయకులు మాటూరి వంశీ,దర్శి రజని రైతులు షేక్ బుజ్జి, వెంకటరెడ్డి, చలమయ్య,ప్రతిపాటి సురేష్ తదితర రైతులు పాల్గొన్నారు.

# కుటుంబం కోసమైనా హెల్మెట్ ధరించండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, జనవరి 22 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని సీపీ మాట్లాడుతూ మీ కుటుంబం క్షేమం కోసమైన ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకోని రోడ్డు రవాణా శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసి బ్కెక్ ర్యాలీకి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సి వుంటుందని. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని. హెల్మెట్ ధరించడం అలవాటుగా మార్చుకోవాలని. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో అధికంగా తలకు గాయాలు అయి వాహనదారుడు మరణిస్తున్నాడని. ప్రతి వాహన దారుడు క్షేమంగా వారి గమ్య



స్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, మీ అధారపడి జీవిస్తున్న మీ కుటుంటుంబ కోసమైన ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపడం అవసరమని తెలియజేసారు. ఈ కార్యక్రమములో జిల్లా రవాణా శాఖాధికారి పుప్పాల శ్రీనివాస్, అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఎసిపిలు సత్యనారయణ, నాగయ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, సతీష్, చంద్రశేకర్‌తో పాటు రోడ్డు రవాణా శాఖ, పోలీసుశాఖ చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పెరిగిపాడు తండాలో కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ

- కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలిద్దాం
- వ్యాధి నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి
- వైద్య అధికారులు షాద్, ధనుష్

**బెల్లంకొండ, జనవరి 22 (నిఘా న్యూస్):** కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి రెండవ తేదీ వరకు క్రోసూరు మండలం లో కుష్టి వ్యాధి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని "కుష్టు"వ్యాధి రహిత మండలంగా క్రోసూరును తీర్చిదిద్దటంలో భాగస్వామ్యం కావాలని వైద్య అధికారులు మహమ్మద్ షాద్,ధనుష్ లు బుధవారం అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణకు ప్రభుత్వపరంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు.కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న రోగులను ముందుగా నే గుర్తించి సకాలంలో వైద్య సహాయం అందించగలిగితే వ్యాధిని త్వరితగతిన నివారించవచ్చని అన్నారు. కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి రెండవ తేదీ వరకు మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నామని వారు



తెలిపారు బుధవారం పెరిగిపాడు తండాలో కుష్టు వ్యాధిపై జరిగిన ప్రదర్శనలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంసన్ కుష్టి వ్యాధి లక్షణాలను వివరించారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, చెవులు, వీపు, ఎదపై నొప్పిలేని బొడిపెలు, కనుబొమ్మలు రెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడక పోవడం, ముక్కు దిబ్బడ, ముక్కునుండి రక్తం కారటం, కాళ్లు, చేతులు తిమ్మిర్లు, అరికాళ్ళు, అరచేతులలో స్పర్శ కోల్పోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేక పోవడం,చేతులు నుండి వస్తువులు జారిపోవడం, చేతి వేళ్ళు, కాళ్ల వేళ్ళు వంకలు తిరగటం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. లక్షణాలు కలిగిన వారిని గుర్తించి వారికి సమీపంలోని వైద్య ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆరోగ్య కేంద్రాల్లోని ఆరోగ్య కార్యకర్తలు వద్ద బహుళ ఔషధ చికిత్స మందులను అందుబాటులో ఉంచి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వ్యాధి లక్షణాలు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆశ వర్కర్లు మేల్ వాలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి ఏఎన్ఎంలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఏఎన్ఎంలు లక్షణాలు ఉన్న వారి డేటాను ప్రత్యేక యాప్ ద్వారా వైద్య అధికారులకు అందజేస్తారన్నారు. వైద్య అధికారులు లక్షణాలున్న వారికి పరీక్షలు నిర్వహించి కుష్టి వ్యాధి నిర్ధారణ అయితే వ్యాధి తీవ్రతను బట్టి ఆరు నెలల నుండి 12 నెలల వరకు ప్రతి నెల మందులను వైద్య సేవలను వ్యాధిగ్రస్తులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ అమీర్, ఆరోగ్య కార్యకర్త మల్లీశ్వరి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాకేష్ చౌదరి కుటుంబానికి 10 లక్షల చెక్కు

### ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి



**తిరుపతి, జనవరి 22 (నిఘా న్యూస్):** చంద్రగిరి మండలం పరిధిలోని మామిడి మానుగడ్డ గ్రామానికి చెందిన కందులవారి పల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి ఏనుగుల దాడిలో మృతి చెందడం జరిగింది.రాకేష్ చౌదరి మృతి చెందిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి, ఫారెస్ట్ మినిస్టర్ దృష్టికి తీసుకువెళ్లిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దానిలో భాగంగా బుధవారం కందులవారి పల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి స్వగ్రామం మామిడి మానుగడ్డకు ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధా రెడ్డి, ఫారెస్ట్ అధికారులు కలసి రాకేష్ చౌదరి కుటుంబానికి 10 లక్షల రూపాయలు చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేదాంతపురం పంచాయతీ శిలాఫలకం ధ్వంసం



**అశ్వారావుపేట, జనవరి 22 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలం, వేదాంతపురం పంచాయతీ భవన నిర్మాణానికి గతేడాది మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ధ్వంసం చేశారు. గత పాలకవర్గం సర్పంచ్ సోమిని శివ శంకర్ ప్రసాద్ విషయాన్ని గమనించి బుధవారం అధికారులను అడగగా అప్పటికప్పుడు కొత్త శిలాఫలకాన్ని తెప్పించి ఏర్పాటు చేశారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదని బీఆర్ఎస్ నాయకులు మండి పడుతున్నారు.

## సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండా

### దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ



**మధిర, జనవరి 22 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపటమే ప్రధాన ఏజెండా చేసుకొని అనునిత్యం శ్రమిస్తున్నానని ప్రతి సంక్షేమ పథకం దెందుకూరు గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాల అమలుపై ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభలో కోట వెంకటకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వెంకటకృష్ణ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామంలో ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధారంగా జాబితాలో నమోదైన వారికి సంక్షేమ పథకాలు 100శాతం అందుతాయని,ఇందులో ప్రజలెవరూ ఎలాంటి సందేహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి అభివృద్ధికి.. నిధుల కొరత రాకుండా చూస్తాను

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, జనవరి 22 (నిఘా న్యూస్):** తిరుపతి నగర అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం అధికప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు.స్మార్ట్ సిటీ పనుల పూర్తికి రాష్ట్ర వాటా కింద రావాల్సిన నిధులను వీలైనంత త్వరగా ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. బుధవారం స్మార్ట్ సిటీ, తుడాలో అభివృద్ధి పనులపై మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సమీక్ష నిర్వహించారు.19 స్మార్ట్ సిటీ పనులు పెండింగ్ లో ఉండగా వీటి పూర్తి చేయడానికి నిధులు అవసరమని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తక్షణం 25 కోట్లు మంజూరు చేస్తే స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు పూర్తవుతాయని అధికారులు ఆయనకు తెలిపారు. గత ప్రభుత్వం స్మార్ట్ సిటీ పనులకు సంబంధించి కేంద్రం వాటాకు సమానంగా రాష్ట్ర వాటా ఇవ్వకుండా చేతులెత్తేయడంతో పనుల్లో జాప్యం చోటుచేసుకుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఎన్డీఏ కూటమి ఏర్పాటైన వెంటనే 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం పెండింగ్ లో ఉన్న రాష్ట్ర వాటాను చెల్లించడంతో మున్సిపల్ శాఖకు కేంద్రం నిధులు విడుదల చేసిందని ఆయన చెప్పారు.స్మార్ట్ సిటీ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రావాల్సిన నిధులపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఆయన చెప్పారు. శెట్టిపల్లి భూ సమస్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో అతి త్వరలో పూర్తిగా పరిష్కారమౌతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో శెట్టిపల్లిని మున్సిపల్ కార్పోరేషన్ లో కలిపిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం శెట్టిపల్లి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తుడా పరిధిలోకి తిరిగి తీసుకొస్తోందని ఆయన చెప్పారు. తిరుపతి అభివృద్ధి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకుని నెలలో ఒక రోజు నగర అభివృద్ధిపై సమీక్షించి సమన్వయ లోపం లేకుండా చూస్తే బాగుంటుందని ఆయన అధికారులు సూచించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ తో పార్కులు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. రాయలచెరువు రోడ్డు రైతు బజార్ ను ఆనుకుని నిర్మిస్తున్న తుడా టవర్స్ ను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ,తుడ సెక్రటరీ వెంకటనారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్లు కృష్ణారెడ్డి, శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జి.ఎం.చంద్రమౌళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, తిరుపతి నగరపాలక సంస్థ, తుడా ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని సందర్శించిన విదేశీ బృందం



**బెల్లంకొండ, జనవరి 22 (నిఘా న్యూస్):** మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో పండిస్తున్నటువంటి మోడల్స్ ను కే .విజయసాగర్ పరిశీలించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి ముందుగా వారికి ప్రకృతి వ్యవసాయం సార్వత్రిక సూత్రాలను వివరించడం జరిగింది. తరువాత బృందానికి బీజామృతం, ద్రవజీవామృతం, నీమాస్త్రం , విత్తన గుళికలు, తయారు చేసి చూపించడం వాటి వలన రైతులకు, భూమికి పర్యావరణానికి కలుగు ప్రయోజనాలను వివరించడం జరిగింది. తరువాత కె. జ్యోతి నిరంతరం ఆదాయం ఇచ్చే మోడల్(ఏ.టి.ఎం) సూర్యమండలం మోడల్ లో 27 రకాల కూరగాయ పంటలు ఆకుకూరలు, దుంప జాతి ,తీగజాతినూనె, జాతి పూల రకాలు వివిధ రకాల పంటలను 20 సెంట్లు పొలంలో వేసి నిరంతరం 365 రోజులు ఈ మోడల్ ద్వారా నెలకు ఐదు నుండి10 వేల రూపాయలు వరకు ఆదాయం వస్తుందని మహిళా రైతు తెలిపారు. భూమిలో వివిధ రకాల పలు పంటలు వేయడం వలన జీవవైవిధ్యం పెరిగి భూమి సారవంతమవుతుందని,చీడ పీడల ఉధృతి తక్కువగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. స్వయం సహాయక సంఘం లోని మహిళా రైతు టీ. సావిత్రి కిచెన్ గార్డెన్, నరసింహారావు ప్రకృతి వనరుల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామ సమైక్య పరిధిలో ప్రకృతి వనరుల కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు ఘనజీవామృతం అన్ని రకాల పంటలకు కావలసిన కషాయాలు రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బెల్లంకొండ లోని హజరబి, నూర్జహాన్, కంది, మొక్కజొన్న ఏ గ్రేడ్ మోడల్, ఏటీఎం మోడల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్ వై ఎస్ ఎస్, ఎస్ కార్తీక్, పల్నాడు జిల్లా సిబ్బంది ఎన్ ఎఫ్ ఏ లు సైదయ్య, నందకుమార్, సౌజన్య, ప్రవీణ, బెల్లంకొండ మోడల్ ఎంటిఎల్ పవన్ కుమార్, ఎంటి లు అనంతలక్ష్మి, జయలక్ష్మి, అంజలి, వి ఏ ఏ శ్యామ్ ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మహిళా రైతులు పాల్గొన్నారు.

## అర్హులను గుర్తించేందుకే మళ్లీ గ్రామ సభలు

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**నేలకొండపల్లి, జనవరి 22 (నిఘా న్యూస్):** నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్ళీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం మోటపురం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, పైనంపల్లి, అప్పలనర్సింహాపురం, కట్టుకాచారం, కొంగర, బుద్దరాం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి ప్రసంగించారు. గతంలో జరిగిన గ్రామ సభల్లో దరఖాస్తు ఇచ్చి ప్రస్తుతం ఈ నెల 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాకపోతే ఎవరూ కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. వారి కోసమే మళ్లీ ఈ గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నాలుగు రోజులు పాటు విడతల వారీగా ఆయా గ్రామాల్లో జరిగే గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకునే వారిలో నిజమైన అర్హులు ఉంటే వారికి వెంటనే పథకాలను అందించడం జరుగుతుందన్నారు. రెచ్చగొట్టే మాటలను ఈ ప్రభుత్వం పట్టించుకోదని చిత్తశుద్ధితో పనిచేయడమే ఈ ప్రభుత్వానికి తెలుసన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండల గ్రామాల్లో ఇప్పటికే దాదాపుగా అన్ని రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మద్దినేని బేబి స్వర్ణ కుమారి, ఆర్డీవో నర్సింహారావు, స్పెషల్ ఆఫీసర్ రమేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

### హథీరాంజీ మఠాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**తిరుపతి, జనవరి 22 (నిఘా న్యూస్):** హథీరాంజీ మఠాన్ని బుధవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సంధర్శించారం 120 ఏళ్ళ కిందట బిల్డింగ్ ను నిర్మించినట్లు ఇంజినీరింగ్ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మఠం బిల్డింగ్ పటిష్టత పై నిపుణాలు ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు నరసింహ యాదవ్, రాజా రెడ్డి, వరప్రసాద్, కార్పొరేటర్లు నరసింహాచ్చారి, ఆర్సీ మునికృష్ణ, నైనార్ శ్రీనివాస్, సునీల్ చక్రవర్తి, కోదండ, సుధా, కేఎంకే లోకేష్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### వ్యక్తిత్వ వికాసంతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు



**తిరుపతి, జనవరి 22 (నిఘా న్యూస్):** చిన్ననాటి నుండి విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వం వికాసంపై అవగాహన ఉంటే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్, రేవతి ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ పోలీస్ రామ్మూర్తి అన్నారు. తిరుపతి సత్యనారాయణపురం ప్రభుత్వ జడ్పీ హైస్కూల్లో బుధవారం విద్యార్థిని విద్యార్థులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ తిరుపతి అధ్యక్షులు, రీజినల్ డైరెక్టర్, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ తహ సున్నీసా బేగం ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి అధ్యక్షతన వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్ననాటి నుండి విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన ఉండాలన్నారు. అప్పుడే వారి లక్ష్యాన్ని సాధించవచ్చునని చెప్పారు.ఆ దిశగా విద్యార్థిని విద్యార్థులు నేర్చుకోవాలని తెలియజేశారు. అనంతరం తహ సున్నీసా బేగం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు వ్యక్తిత్వ వికాసంపై ఆధారపడి ఉంటుందన్నారు. చిన్ననాటి నుండి మంచి చెడులను తెలుసుకుంటూ పిల్లలు ఎదగాలని సూచించారు. అప్పుడే తల్లిదండ్రులకు సమాజానికి రాష్ట్రానికి దేశానికి మంచి జరుగుతుందని అన్నారు,ప్రతి ఒక్కరికి వ్యక్తిత్వ వికాసంపై అవగాహన ఉండాలని ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ సంధ్యారాణి ఉపాధ్యాయుల బృందం శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రైనర్స్ నాదముని, ముఖేష్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**బాగ్ అంబర్‌పేట్ డివిజన్‌లోని పోచమ్మ బస్తీ గాంధీ నైట్ పాఠశాల కమ్యూనిటీహాల్ కు సంబంధించిన స్థలంలోకి ఆక్రమంగా జరిగి స్లాబ్ ఏర్పాటు చేస్తున్న పక్క ఇంటి యజమాని. జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ -16 టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న స్థానిక ప్రజలు.**

**–అంబర్ పేట, జనవరి 22 (నిఘా న్యూస్):**

# అధికార లాంఛనాలతో అమర జవాన్ అంత్యక్రియలు

- కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదులతో పోరాడి మరణించిన వీర జవాన్ కార్తీక్
- అంత్యక్రియలలో పాల్గొనడానికి వేలాదిగా తరలి వచ్చిన యువత
- వీర జవాన్ కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం: జిల్లా కలెక్టర్





**బంగారుపాళ్యం, జనవరి 22 (నిఘా న్యూస్):** కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదులతో జరిగిన భీకర పోరాటంలో మరణించిన వీర జవాన్ కార్తీక్ కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం వీర జవాన్ కార్తీక్ కు తన స్వగ్రామమైన బంగారుపాళ్యం మండల, ఎగువ రాగిమానుపెంటలో అధికారిక లాంఛనాలతో నిర్వహించిన అంత్యక్రియలలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు కే.మురళీ మోహన్, గురజాల జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీర జవాన్ కార్తీక్ యాదవ్ కాశ్మీర్ సరిహద్దుల్లో ఆదివారం ఉగ్రవాదులతో పోరాడి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మరణించారని, వీరోచితంగా పోరాడి అసువులు బాసిన వీర జవాన్ కార్తీక్ కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా నిలిచి పూర్తి సహకారం అందించడానికి ముఖ్యమంత్రి కార్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. వీరమరణం పొందిన వీర జవాన్ కార్తీక్ దేశం కోసం పోరాడాలన్న యువతకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. వీర జవాన్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడం జరుగుతుందన్నారు. కార్తీక్ కుటుంబం వ్యవసాయంపై ఆదారపడి జీవించేవారని వారి కుటుంబానికి ఐదు ఎకరాల భూమి ప్రభుత్వం తరపున అందించే చర్యలు చేపడతామన్నారు. పూతలపట్టు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదులతో పోరాడి వీరమరణం పొందిన వీర జవాన్ కార్తీక్ దేశం కోసం చేసిన త్యాగం యువతకు ఆదర్శమని తెలిపారు. అమర జవాన్ మరణం అతని కుటుంబానికి తీరని లోటని, కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాధించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనలో ఉన్నారని, కార్తీక్ మరణ వార్త తెలిసిన వెంటనే అతని వీరమరణం వృధా పోకూడదని, రాష్ట్ర ప్రభుత్వం తరపున వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారని తెలిపారు. వీర జవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. ఎగువరాగి మానుపెంటలో కార్తీక్ కుటుంబం నివాసం ఉంటున్న కాలనీకి వీరజవాన్ కార్తీక్ పేరు పెట్టేలా పంచాయతీ తరపున తీర్మానం చేయడం జరిగిందని, అతను చదువుకున్న పాఠశాలలో విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.



## శ్రీశైలంలో మహా శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

- ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు
- సమావేశంలో పాల్గొన్న నంద్యాల ప్రకాశం మహబూబ్ నగర్ జిల్లాల అధికారులు
- హాజరైన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

**శ్రీశైలం, జనవరి 22 (నిఘా న్యూస్):** శ్రీశైల మహా క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై నంద్యాల జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి నంద్యాల ప్రకాశం, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన అధికారులు హాజరయ్యారు. వచ్చేనెల 19నుంచి మార్చి ఒకటో తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. బ్రహ్మోత్సవాలకు అధికారులందరూ యాక్షన్ ప్లాన్ ప్రకారం తక్షణమే పనులు మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వచ్చేనెల 13తేదీ నాటికి పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. పాదయాత్ర భక్తులకు సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రకాశం నంద్యాల జిల్లా పరిధిలోని రహదారుల మరమ్మతులు, నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలన్నారు.శ్రీశైలంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల సౌకర్యాలపై దేవస్థానం తరపున ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తున్నట్లు ఈవో ఎం.శ్రీనివాసరావు తెలిపారు. చిన్నపిల్లలకు క్యూఆర్ కోడ్ రిస్ట్ బ్యాండ్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్ రిస్ట్ బ్యాండ్లు ధరించడం వల్ల చిన్నారులు తప్పిపోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగుకుండా ఏర్పాట్లు చేయడానికి ఇప్పటికే పనులు మొదలు పెట్టినట్లు ఈవో ఎం.శ్రీనివాసరావు తెలిపారు.

## శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలపై సమీక్ష

- శివయ్య బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం : ఎమ్మెల్యే
- భక్తులకు త్వరగా దర్శనం అయ్యే విధంగా ఏర్పాట్లు : ఈవో బాపిరెడ్డి
- ఫిబ్రవరి 21 నుంచి మార్చి 6వ తేదీ వరకు బ్రహ్మోత్స వాలు



**శ్రీకాళహస్తి, జనవరి 22 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆలయంలో వచ్చే నెల 21వ తేదీ నుంచి జరగబోయే బ్రహ్మోత్సవాలు అధికారుల సమన్వయంతో సామాన్య భక్తులకు అందుబాటులో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా పాలనాధికారి డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ పరిపాలన భవనంలో ఆలయ ఈవో బాపిరెడ్డి, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం వివిధ శాఖ అధికారులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేసిన కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి నెల 21 నుంచి మార్చి ఆరో తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని కావున మొదటి సమావేశం నిర్వహించడం జరిగిందని, శాఖల వారీగా చేయాల్సిన పనులపై సమక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి విద్యాసాగర్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేద విద్యార్థులు

### వేద విద్యార్థులకు నివాళులర్పించిన టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి



**మంత్రాలయం, జనవరి 22 (నిఘా న్యూస్):** కర్ణాటకలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన ముగ్గురు వేద విద్యార్థులు, డ్రైవర్ భౌతిక ఖాయాలకు బుధవారం మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు, మంత్రులు సంఘీభావం ప్రకటించారని వారికి కొండంత ధైర్యం చెబుతూ అన్ని విధాలుగా ప్రభుత్వం నుంచి ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ నాయకులు అశోక్ రెడ్డి, వరదరాజులు, రఘు, డిసిసి తిమ్మప్ప, శివ,దేవిడ్ తదితరులు మృతులకు నివాళులర్పించారు.

## దక్షిణేశ్వర్ కేదార్నాథ్... నూతన ఆలయ నిర్మాణం పనులు ప్రారంభం

### హాజరైన మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్




**మనోహరాబాద్, జనవరి 22 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కాళ్ళకల్ గ్రామ శివారులో నిర్మించ తలపెట్టిన దక్షిణేశ్వర్ కేదారీనాథ్ ఆలయం నిర్మాణ పూజ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. ఈ సందర్భంగా వారిని తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, కాళ్ళకల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ వారిని స్వాగతిస్తూ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో వివిధ రకాల భాషలు, వివిధ రకాల మత సాంప్రదాయాలు ఉండడం అభినందనీయం భారతదేశంలోని రాష్ట్రాలు వేరైనా భిన్నత్వంలో ఏకత్వం ఉంటుందని వారు తెలుపుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో వివిధ వ్యాపారాలలో నిమగ్నం అయ్యారని వారిని చేరదీసి గౌరవించుకోవడం సాంప్రదాయమని ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తెలిపారు. గౌరారం జగన్ గౌడ్, మేకల వెన్నెల రామకృష్ణుడు, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో.. నకిలీ గిరిజనులు



- గిరిజన పత్రాలతో గిరిజనేతరులు చాలామణి
- నిబంధనలకు వ్యతిరేకంగా కుల ధృవీకరణ పత్రాలు మంజూరు
- రిజర్వేషన్ ఫలాలను కోల్పోతున్న గిరిజనులు
- నకిలీ గిరిజనులపై గిరిజన సంఘాల ఆగ్రహం

> ప్రపంచంలో ప్రతి మనిషి తమ జీవితంలో ఉపయోగిస్తున్న వస్తువులలో నకిలీ వస్తులు రావడం చూస్తూనే ఉన్నాం కాని నకిలీ మనుషులు రావడం ఎప్పుడైనా చూసారా అది ఎక్కడో కాదు పోలవరం ఏజెన్సీ ప్రాతంలో మాత్రం నకిలీ గిరిజనులు అన్ని మండలాలలో దర్శనం ఇస్తున్నారు.

**జీలుగుమిల్లి, జనవరి 22 (నిఘా న్యూస్):** షెడ్యూల్ కులాల, తెగల ధ్రువీకరణ పత్రాలను పొందాలనుకునే వారు ఆర్థికంగా, సామాజికంగా, విద్యపరంగా వెనకబడి ఉన్నామని నిరూపించుకోవాలి. ఎస్సీ, ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలను జారీచేసే అధికారులు కూడా అన్నివిధాలా అర్హులైన వారికే ఇవ్వాలి. కాని పోలవరం ఏజెన్సీ ప్రతాలలో మాత్రం అల జరగడం లేదు. అసలు గిరిజన మహిళకు, గిరిజనేతరుడికి వివాహానంతరం జన్మించిన పిల్లలకు ఎస్టీ హొదా ఉండదని. రిజర్వేషన్లు వారికి వర్తించవని సుప్రీంకోర్టు తేల్చిచెప్పించి. గిరిజన మహిళను వివాహమాడిన వ్యక్తి కూడా తాము ఎస్టీ అని చెప్పుకోవడానికి విలు లేదని 1993లో జస్టిస్ హెచ్ కె. సేమా, జస్టిస్ ఎ ఆర్. లక్ష్మణ్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టంచేసింది. షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన వ్యక్తి బోగస్ ధ్రువీకరణ పత్రం ద్వారా తాము ఎస్సీ లేదా ఎస్టీ కులాలకు చెందిన వారమని చెప్పుకోవడం రాజ్యాంగాన్ని మోసగించడమే అవుతుందని న్యాయమూర్తులు తెలిపారు. అధికరణం 14, 21ల ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘన కిందికి వస్తుందని, ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే ముందు సక్రమంగా విచారణ జరపాలని అధికారులకు సూచించారు. బోగస్ ధ్రువీకరణ పత్రాల ద్వారా రిజర్వేషన్ క్యాటగిరిలో ఉద్యోగాలు పొందేవారు వల్ల అసలైన గిరిజనులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. తరతరాల నుండి ఏజెన్సీలో జీవనాన్ని సాగిస్తున్న గిరిజనులు ప్రస్తుతం అనేక ఇబ్బందులకు గురైతున్నారు. అమాయకమైన గిరిజన అమ్మాయిలను మోసగించి పెళ్లి చేసుకొని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, గిరిజనేతరులు లబ్ధిపొంతున్నారని. దీని ద్వారా గిరిజనులు పొందవలసిన రిజర్వేషన్ ఫలాలను కోల్పోతున్నారని గిరిజన నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మైదాన ప్రాంతాల నుంచి ఏజెన్సీ ప్రాంతాలకు వలస వచ్చిన కొంతమంది గిరిజన సామాజక వర్గానికి చెందిన వారు గిరిజన భూములను అధిక రెట్లకు పెంచి కొనుగోలు చేస్తూ, స్థిరంగా నివాసాన్ని ఏర్పాటు చేసుకొని ఉద్యోగాలు,అధిక బుస్వాములుగా ఉంటు ఆర్థికంగా లబ్ది పోందుతున్నారని ఏజెన్సిలో వలసల పరంగా వచ్చిన వారికి ఏజెన్సీ గిరిజన రిజర్వేషన్ హక్కులను తీసివేయాలని, అలాగే నకిలీ గిరిజనులపై, నకిలీ గిరిజన కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసిన అధికారులపై ప్రభుత్వం అలాగే గిరిజన ప్రజా ప్రతినిధులు, ఐటీడీఏ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బోగస్ పత్రాలతో... 25ఎకరాల అక్రమ రిజిస్ట్రేషన్

### మా పేరుమీద ఉన్న భూమి దక్కకపోతే ఆత్మహత్యలే శరణ్యం అంటున్న బాధితులు



**తూప్రాన్, జనవరి 22 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండల పరిధిలోని దాతర్ పల్లి గ్రామంలోని సర్వే నెంబర్లు 60, 62, 63 సుమారు 25 ఎకరాల 27 గుంటల భూమిని కోర్టు కేసు ఉన్నప్పటికీ వేరేవారి మీద 25 ఎకరాల భూమిని కాటిపాముల రాజు మియాపూర్, కరీంనగర్ వాసు మీద 25ఎకరాల 27గుంటల భూమిని చేయడం జరిగిందని బాధితులు మీడియాతో తెలిపారు. వివరాల్లోకి వెళ్తే 2018 లో చంద్రశేఖర్ రెడ్డి సన్నాఫ్ లేట్ రామ్ రెడ్డి మేరీ గ్రేస్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు మరణించడం జరిగింది, కానీ 2021లో బతికున్నాడని కాటిపాముల రాజు కాగితాలు సృష్టించి 25.27గుంటల పట్టా సర్టిఫికెట్లు సృష్టి చేసుకోవడం జరిగిందని బాధితులు మీడియాతో తెలిపారు. బై నంబర్లు వేసి రిజిస్ట్రేషన్లు చేయడం జరిగిందని బాధితులు ఉదయ్ కుమార్, ఇప్ప యాదగిరి, కిషోర్, రవి గుప్త, శేఖర్, బాధితులు తెలిపారు. ఇప్పటికైనా మాకు న్యాయం జరగకుంటే ఆత్మహత్యల శరణ్యమని అక్రమార్కులకు పాల్పడిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి న్యాయం జరిగేంత వరకు పోరాడుతానని తెలిపారు.

**ఎమ్మార్వో వివరణ..**

2021లో 25.27గుంటల భూమిని ఒరిజినల్ పట్టాదారులు మేరీ గ్రేస్ ఎడ్యుకేషన్ సొసైటీకి అమ్మకాలు జరిపినారు, 2021 మోటేశన్ ను అప్పటి తహసిల్ అమలు చేయడం జరిగింది.కానీ అప్పుడున్న కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యంతో పహానిలో కొన్నవారి పేరు ఎంట్రీ చేయకపోవడం వలన అదును చూసుకొని రెండవ పార్టీ ఈ భూమిని మరోమారు అమ్మకాలు పెట్టింది. 2018లో మేరీ గ్రేస్ సొసైటీ వారు అడంగల్ పహానిలో మా పేరును నమోదు చేయాలని కోరడంతో మీరు కోర్టుకు వెళ్లి పరిష్కరించుకోవాలని అప్పటి ఎమ్మార్వో మేరీ గ్రేస్ సొసైటీ వారికి చెప్పడంతో వారు కోర్టుకు వెళ్ళినారు, దాంతో కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో ప్రస్తుత మండల అధికారులు మెరీ గ్రెసి సొసైటీకి పట్టా పాస్ బుక్కులు జారీ చేసినారని ఒక ప్రకటనలో మండల అధికారులు వివరణ ఇచ్చారు.

# అనంతగిరి గ్రామ సభలో గందరగోళం

- సంక్షేమ పథకాల లబ్ధిదారుల లిస్టులో ధనికుల పేర్లు
- అర్హుల పేర్లు లేక పోవడంతో గ్రామస్థుల ఆగ్రహం
- సభ మధ్యలోనే వెళ్లిపోయిన అధికారులు




**అనంతగిరి, జనవరి 22 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా,రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళను, అర్హులైన వారందరికీ అందజేయాలనే, బుధవారం 22వ తారీఖున అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నారు దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభ ఘర్షణకు దారితీసింది. అర్హుల పేదలకి ప్రభుత్వ ఉద్యోగులు,భూస్వాముల కుటుంబాల పేర్లు లిస్టులో రావడంతో ఒక్కసారిగా అధికారులపై గ్రామస్థులు విరుచుకుపడ్డరు. గ్రామ ప్రజలు గ్రామసభలో గతంలో సంక్షేమ పథకాలకు అప్లై చేసుకున్న లబ్దిదారుల లిస్టను అధికారులు గ్రామస్తులకు చదివి వినిపించారు. దీంతో గ్రామస్తులు తమ పేర్లు రాలేదని అనర్హుల పేర్లు వచ్చాయని, భూస్వాములకే, ధనవంతులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారి పేర్లు వస్తున్నాయని అధికారులను ప్రశ్నించడంతో గందరగోళం నెలకొన్నది. దీంతో అధికారులు అర్హులు ఎవరైనా ఉంటే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అయినా వినకుండా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు గ్రామస్తులకు వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుష్మ, టెక్నికల్ అసిస్టెంట్ అంజిరెడ్డి, గ్రామ కార్యదర్శి నరేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రువాయూరప్ప ట్రస్ట్ బోర్డ్ నిర్లక్ష్యంపై భక్తుల మండిపాటు

### దేవాదాయ శాఖ మంత్రి సురేఖను కలిసి ఫిర్యాదు చేయాలని తీర్మానం దేవాలయ పరిరక్షణ కమిటీ నిర్ణయం



**అంబర్‌పేట, జనవరి22 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్‌పేట్ గురువాయూరప్ప శ్రీకృష్ణ మందిరం ట్రస్ట్ బోర్డ్ తీరుపై భక్తులు, అయ్యప్ప స్వాములు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం దేవాలయ పరిరక్షణ కమిటీ సభ్యులు గురుస్వాములు శేఖర్ రెడ్డి, సతీష్ ముదిరాజ్, శేఖర్, తిరుపతి గుప్తా, బుజ్జి మురళి మోహన్, వన్నాడి రమేష్ కృష్ణ, కిషోర్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దేవాలయంలో నెలకొన్న సమస్యలపై వారు చర్చించారు. గత ఐదు రోజులుగా దేవాలయంలో నల్లాలు పనిచేయడం లేదు. దీనివల్ల కాళ్లు కడుక్కోవడానికి భక్తులు ఇబ్బంది పడుతున్నారని వారు తెలిపారు.ఈ విషయాన్ని మందిరం ట్రస్ట్ బోర్డ్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. గురువాయూరప్ప శ్రీకృష్ణ మందిరం ట్రస్ట్ బోర్డ్ తీరుపై దేవాలయంలో జరుగుతున్న అవకతవకలపై త్వరలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు దేవాలయ పరిరక్షణ కమిటీ సభ్యులు వెల్లడించారు.

# పోచారంలో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనల జోరు

### మూడు కోట్ల 20 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి



**ఘట్‌కేసర్, జనవరి 22 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని దాదాపు మూడు కోట్ల 20 లక్షల అభివృద్ధి పనులను బుధవారం నాడు చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి సుడిగాలి పర్యటన చేసి పలు వార్డులలో అభివృద్ధి చేసిన పనులను ప్రారంభోత్సవం చేశారు. మొదట ఐదో వ వార్డు కౌన్సిలర్, చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి కౌన్సిల్ సభ్యుల సహకారంతో అన్నోజిగూడలో ఉన్న జనరల్ వైకుంఠ ధామం, డ్రైనేజీ, ఎస్సీ వైకుంఠ ధామంను ప్రారంభించారు. అదే విధంగా ఏడవ వార్డు కౌన్సిలర్ ఆకిటీ శైలజ, రాజీవ్ గృహకల్పలో డ్వాక్రా భవనం అదనపు అంతస్తును, భూగర్భడ్రైనేజీ ప్రారంభోత్సవం చేశారు. 13వ వార్డు కౌన్సిలర్ సామల శ్రీలత దాదాపు 77 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు ప్రారంభించారు. 14వ వార్డు కౌన్సిలర్ సుర్వి రవీందర్ గౌడ్ కౌన్సిల్ సహకారంతో సీసీ రోడ్లు ప్రారంభోత్సవం చేశారు. 15వ వార్డు కౌన్సిలర్ అబ్బావతి సరితా ఆధ్వర్యంలో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. 17వ వార్డు కౌన్సిలర్ సుర్వి సుధాలక్ష్మి గౌడ్ కౌన్సిల్ సహకారంతో వైకుంఠ థామాన్ని ప్రారంభించారు. 4వ వార్డు కౌన్సిలర్, వైస్ చైర్మన్ ననావత్ రెడ్యా నాయక్ కౌన్సిల్ సహకారంతో ఎస్ ఎల్ ఎన్ కాలనీలో భూగర్భ డ్రైనేజీని ప్రారంభించారు. 18వ వార్డు కౌన్సిలర్ బద్దం మమత ఆధ్వర్యంలో పోచారంలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, కమిషనర్ వీరారెడ్డి కౌన్సిలర్లు గొంగళ్ల మహేష్, నర్రి ధనలక్ష్మి కాశయ్య, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఆకిటీ శైలజ రెడ్డి, సామల శ్రీలత రెడ్డి, సుర్వి రవీందర్ గౌడ్, అబ్బావతి సరిత స్వామి, సుర్వి సుధా లక్ష్మి శ్రీనివాస్ గౌడ్, మోటుపల్లి పోచమ్మ శ్రీనివాస్, బద్దం మమతా జగన్ మోహన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు అక్రమలి, నాయకులు అభవతి నరసింహ, బైర ఐలయ్య, బోయపల్లి సత్తిరెడ్డి, పోలగోని వెంకటస్వామి, కేఎం రెడ్డి, గాంధారి లక్ష్మీనారాయణ, జితేందర్ నాయక్, కాసుల దానయ్య, రాదారం యాదగిరి, రాదారం శ్రీశైలం, రాజేశ్వర్ రెడ్డి, నల్లవెల్లి మురళి, లక్ష్మణ్ యాదవ్, రాఘవేందర్ రెడ్డి, నవీన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యవారిపల్లిలో భారీ మొసలి

### తాళ్లతో బంధించిన సాగర్ స్నేక్ సొసైటీ వ్యవస్థాపకులు కృష్ణ సాగర్ బృందం




**పెబ్బేరు, జనవరి 22 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం అయ్యవారిపల్లిలో భారీ మొసలిని సాగర్ స్నేక్ సొసైటీ వ్యవస్థాపకుడు కృష్ణ సాగర్ బృంద సభ్యులు పట్టుకున్నారు. బుధవారం ఉదయం గ్రామానికి చెందిన బీచుపల్లి కుటుంబ సభ్యురాలు కవిత తమ ఇంటి ఆవరణలో చెట్లపొదల్లో భారీ మొసలిని చూసి భయాందోళనకు గురైంది. గట్టిగా కేకలు వేస్తూ కుటుంబ సభ్యులకు తెలియజేసింది. వెంటనే జిల్లా కేంద్రంలోని సాగర్ స్నేక్ సొసైటీ వ్యవస్థాపకులు కృష్ణ సాగర్ కు సమాచారం ఇచ్చారు.

**తాళ్లతోకట్టి బంధించారు..**

అక్కడికి చేరుకున్న సాగర్ స్నేక్ సొసైటీ వ్యవస్థాపకులు కృష్ణ సాగర్ బృందం బీచుపల్లి ఇంటి దగ్గర ఉన్న 11 ఫీట్ల పొడవు 230 కేజీల బరువు గల భారీ మొసలిని గుర్తించి తాళ్లతో కట్టి బంధించారు. మూడు గంటల నుంచి మొసలి బారిన ఎవరూ పడకుండా గ్రామ ప్రజలను అప్రమత్తం చేస్తూ ఏఎస్పై వెంకటేశ్వర్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు. కృష్ణ సాగర్ మాట్లాడుతూ ఎండాకాలం సమీపిస్తున్నందున చెరువుల్లో, కుంటల్లో, కాలువల్లో నీళ్ళు తగ్గడం వల్ల కాలువలకు సమీపంలో ఉన్న పంట పొలాల్లోకి, ఇళ్లల్లోకి మొసళ్లు చొరబడుతున్నాయన్నారు. ప్రజలందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## కీటకాల ద్వారా వచ్చే... వ్యాధులపై అంతర్జాతీయ సదస్సు




**తిరుపతి, జనవరి 22 (నిఘా న్యూస్):** కీటకాల ద్వారా సంక్రమించే వ్యాధులపై అంతర్జాతీయ సెమినార్ చెన్నై సవిత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్ (సీమాట్స్) లో నిర్వహించామని తెలిపారు,ఈ కార్యక్రమాన్ని ఇండియన్ చాప్టర్ ఫార్ వెక్టర్ ఏంకాలజీ, అకాడమీ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఎంటమాలజీల సంయుక్త నిర్వహణలో జరిగింది.ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఈ వ్యాధి నివారణలో ఎంకమాలజీ వైద్య నిపుణుల పాత్ర కీలకమని అభిప్రాయపడ్డారు. అయితే వారి పాత్ర పరిమితంగా ఉందని తెలిపారు. ఎంటమాలజీ నిపుణుల సంఖ్య పెరగాల్సి ఉందన్నారు. సీమాట్స్ వ్యవస్థాపకుడు, చాన్స్ లర్ డాక్టర్ ఎన్ ఎం వీరయ్యన్ మాట్లాడుతూ భారత దేశంలోని దంత వైద్య కళాశాలల్లో ప్రథమ స్థాయికి చేరుకుందని, అయితే తరువాత ఏడాది మూడవ స్థానంలో నిలిచిందని అన్నారు. తిరిగి మొదటి స్థానం చేరుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ పాల్ యాదవ్, దీపక్ నెల్లస్వామి, నార్బర్ట్ బెకర్, షీజా వర్గీస్, ముత్తుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటయపల్లి గ్రామ సభలో గందరగోళం

### తప్పుల తడకగా ఇందిరమ్మ ఇండ్ల లిస్టు



**తూప్రాన్, జనవరి 22 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని వెంకటయపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామ సభల్లో గ్రామ ప్రజల నుండి వ్యతిరేక నినాదాలు చోటుచేసుకున్నాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మేడలు ఉన్నవారికి వచ్చాయని, గుడిసెలు ఉన్నవారికి రాలేదని, రైతు భరోసా అర్హులైన వ్యవసాయదారులకు లభించడం లేదని, రేషన్ కార్డులలో అవకతవకలు ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోలేక పోయిందని మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2,500 రూపాయలు ఇస్తానని చెప్పి మాట మార్చిందని, రెండు వేలు ఉన్న పింఛను నాలుగు వేలు చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకుందని పింఛన్ దారులు తిరగబడి నిలదీయడంతో అధికారులు మధ్యలోనే వెళ్లిపోవడం జరిగింది.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com